REGD. No. HNL 18 ESTD: 1930 26-4-1991 శుక్రవారం రు. 1-50 పై

జమీన్‌రైతు

సంపుటి: 62 సంచిక: 17 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

అఖరుదాకా ఇద్దరు అభ్యర్థులనూ 'అదృశ్యం'లో పెట్టి

అదురుదెబ్బ కొట్టాడు జనార్ధనరెడ్డి!

లోక్‌సభకు అభ్యర్థుల ఎంపికలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి



మాగుంట సుబ్బరామిరెడ్డి

ప్రత్యర్థులను అదురుదెబ్బ కొట్టారు; ఢిల్లీ దర్బారులో పనులు జరిపించుకునే తీరు తనకు వెన్నతోపెట్టిన విద్య అని మరొక సారి నిరూపించారు. నెల్లూరు, ఒంగోలు అభ్యర్థుల మార్పు విషయంలో శ్రీ జనార్ధనరెడ్డి రాజకీయ చతురత కొందరి నోళ్ళు మూయిస్తే, మరి కొందరి నోళ్ళు ఆశ్చర్యంతో అట్టే తెరచుకొని వుండిపోయాయి.

ఢిల్లీ విమానం ఎక్కేవరకు ఈ రెండు సీట్ల విషయంలో తనకు పెద్ద ఆసక్తి లేదన్నట్లు ప్రవర్తించారు. "సిటింగ్ అభ్యర్థులే వుంటే నష్టమేమిటి" అని ఎదురు ప్రశ్నలు వేసి ప్రత్యర్థులను ఏమరుపాటులో పెట్టారు. తీరా రాజీవ్‌గాంధీ సమక్షంలో, జాబితాకు టిక్కు పెట్టే సమయంలో పాచిక విసిరేసి, అవతలివారికి తమవాదం విన్పించే అవకాశం కూడా లేకుండా చేశారు.

ఒంగోలు సీటుకు శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డిని ప్రతిపాదించడంలోనే జనార్ధనరెడ్డి రాజకీయ చాణక్యం వెల్లడౌతున్నది. ప్రజలు, పాత్రికేయులే కాదు-హైదరాబాదు, ఢిల్లీలలోని కొమ్ములు తిరిగిన కాంగ్రెస్ యోధులకు కూడా చివరినిముషం



తలమీద మోయలేని బరువే!

వరకు ఈ పేరు తెలియదు. అల్లాఉద్దీన్ అద్భుతదీపం నుంచి అప్పుడే బయటపడ్డట్లు శ్రీ సుబ్బరామరెడ్డి హఠాత్తుగా రంగప్రవేశం చేశారు. తనతో వ్యక్తిగత వైరం పెంచుకోవడంతోపాటు నియోజకవర్గంలోని అసుగుల ఎమ్మెల్యేల ఆగ్రహానికి గురైన రాజమోహనరెడ్డికి టికెట్టు చూసే సావకాశం ఇవ్వకుండా దారుదెబ్బ తీసేందుకు ఒక పథకం ప్రకారం ప్రతిపాదించిన అభ్యర్థి ఆయన. బయటకు చెప్పనప్పటికీ ఆరు నెలల పైనుంచి ఈ ప్రయత్నం జరుగుతూంది. ఉన్నతస్థాయిలో చర్చలు, ప్రత్యేక విమానాలలో పెద్దపెద్దతలల ప్రయాణాలు తొందరగానే జరిగాయి. ఒంగోలులో ఎన్నికల కార్యాలయంకోసం జాడుగిల్లు, టెలిఫోను తీసుకోవడంకూడా నెల క్రితమే జరిగిపోయిందంటే, ఈ నిర్ణయం వెనుక నడిచిన రహస్య కథను అర్థం చేసుకోవచ్చు.

కనీసం అర్థప. మెజార్టీకి కూడా ముఖ్యమంత్రి ఈ పేరను సూచాయగా సైతం



కుమారి కె పద్మశ్రీ

చెప్పలేదు. గతవారం జాబితా ఖరారైనద్వారా మాత్రమే శ్రీ సుబ్బరామరెడ్డి అభ్యర్థిత్వం వార్త పదిమందికీ తెలిసింది. ఆ దశలో

—కొరవ 6వ పేజీలో

టిక్కెట్లకోసం ఢిల్లీనేతలకు పరువు తాకట్టు పెట్టారు నాయకులు!

"మన రాష్ట్ర వర్లి పెద్దలాయిటోయ్" అని గిరీశం ఏ ముహూర్తాన అన్నాడోగానీ అది అక్షరాలా అమలు జరుగుతున్నట్టు చూపిస్తున్నారు. ఢిల్లీలో లోక్‌సభ టిక్కెట్ల పైరవీల కోసం సీలస్థాయికి దిగినట్లు అక్కడికి అందిన సమాచారం తెలుపుతోంది. అభ్యర్థుల ఎంపిక రాగం ఢిల్లీకి మారడంతో తెలంగాణా నాయకులు మంచీ మర్యాలంతో పాటూపాటిన ఢిల్లీకి చేరకాని అధిష్టాన వర్గ పెద్దలను బుట్టలో వేసుకునేందుకు అన్ని రకాల వ్యసనాలను రుచి చూపిస్తారట. ఢిల్లీ నుంచి తిరిగివచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గుంటూరు సీటుకోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. వరంగల్‌కు చెందిన మంత్రాలాచారికి హనుమకొండ టిక్కెట్టు ఇప్పిస్తానని ఢిల్లీలో ఆమెను వెంటేసుకొని తిరుగుతున్నారట. మహబూబ్‌నగర్ సీటుకోసం ప్రయత్నిస్తున్న పి.సి.సి. జాయింట్ సెక్రటరీ కాళిదాస్ ఒక మహిళా బృందంతో ఢిల్లీలో తిష్టవేశారట. గంగాభవానీ, నర్సాపూర్ టిక్కెట్టు కోసం తెగ పైరవీలు చేస్తుందట. కాంగ్రెస్ మహిళా విభాగానికి చెందిన ప్రతినిధి గుంటూరు టిక్కెట్టు కోసం కలవిధాలా తున్నా తాత్పర్యంగాస్తూ గత పాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ విజయావకాశాలను వద్దేకరిపించడంతాక మరేమిటి?

కాంగ్రెస్ అసమ్మతిపైనే 'దేశం' ఆశలు

'సొంతబలం లేకపోతే ఎదుటివాడి బలం పీక గెలవమని వెనకటి కెవడో" అన్నట్లు ప్రస్తుతం తెలుగుదేశం కూడా ఇదేబాటలోనడుస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో 86 స్థానాలకు పోటీ సిన తెలుగుదేశం దావుతప్పి కన్నులొట్టపోయి కేవలం రెండుస్థానాలను మాత్రం దక్కించుకో గల్గింది ఈసారికూడా తెలుగుదేశం 86 స్థానాలకు పోటీచేయాలని నిర్ణయించింది ఇప్పుడుకూడా గత ఎన్నికల పరిస్థితే ఎదురైతే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి నూకలు చెల్లినట్లే అందుకే మడి గట్టుకొని కూర్చోకుండా మాటి కాంగ్రెస్ వాదుల్ని, కాంగ్రెస్ పార్టీలోని అసమ్మతి వాదుల్ని మచ్చికచేసుకొని, కాంగ్రెస్‌ను కాంగ్రెస్ వాళ్ళతోనే కొడవాలన్న' రాజకీయ రణనీతిని తెలుగుదేశం నాయకులు అనుసరిస్తున్నారు. టిక్కెట్టు కోసం ఆశించి భంగపడిన కాంగ్రెస్ అభ్యర్థులను దువ్వుతున్నారు. కర్నూలు లోక్‌సభ అభ్యర్థిపై కోట్ల విజయభాస్కర రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే మాజీమంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి తన ఇంట్లో క్యాంప్ నడుపుతున్నాడు.

—తరువాత 7వ పేజీలో

* హైదరాబాదు వార్తలు విశేషాలు *

మంత్రులు ఇద్దరు ఈ విషయాలు చెప్పి ముక్కుమీద వేలేసుకు టున్నారు. ఆంధ్రరాష్ట్రం నుంచి ఎవరైనా వస్తున్నారంటే ఏ.ఐ.సి.సి పెద్దలకు నోరూరుతోందట. టిక్కెట్లు ఆశిస్తున్నవారు ఆంధ్రభవన్‌లో, హోటళ్ళలో ఇసకేసి 'దుకాణాలు' తెరిచారట. ఎవరికి ఏది కావాలో అది సరఫరా చేయడానికి అన్ని ఏర్పాట్లుచేశారట. ఈ టికెట్ల కేటాయింపు మరో వారం రోజులు వాయిదాపడితే దాగుణ్ణా అని ఒక ఏ ఐ సి.సి. సభ్యుడు వ్యాఖ్యానించాడంటే మనవాళ్ళ బాగోతం ఎంతదాకా పోయిందో అర్థంచేసుకోవచ్చు.

గుంటూరు జిల్లాకు చెందిన రాయపాటి ప్రియత్నంచేసి వచ్చింది.

పార్టీ సబ్‌కమిటీ సమావేశానికి హాజరయ్యేందుకు ఢిల్లీకి వెళ్ళిన ముఖ్యమంత్రికి ఇదేలా పెద్ద తలనొప్పి కలిగించిందట ఇలావుండగా పి. సి. సి అధ్యక్షుడు ముఖ్యమంత్రి అభ్యర్థుల ఎంపికలో బాగా వాదులాడుకున్నట్లు ఢిల్లీ పత్రికలు టైమ్స్ ఆఫ్ ఇండియా, హిందూస్తాన్ టైమ్స్ ప్రముఖంగా వార్తలు ప్రచురించాయి. ముఖ్యమంత్రి, పి సి సి అధ్యక్షుడు కనీసం ఎదురుపడటానికి కూడా ఇష్టపడటంలేదని ఆ పత్రికలు రాశాయి ఢిల్లీ పెద్దలు మాత్రం లాడుతెగనివ్వకుండా వినోదించారు. నామినేషన్ల గడువు దగ్గరపడు

పినాకి తీరం

ధన రాజకీయమా!

ధన రాజకీయమా! నీకు నేను జోహార్ చెప్పలేకపోతున్నాను; జేకొట్టలేకపోతున్నాను; జిందాబాద్ అనలేకపోతున్నాను; జోహారం అంటూ వంగివంగి సలాంచేయలేకపోతున్నాను; జిహా అని వినయ విధేయతతో పలుకలేకపోతున్నాను; బహుపరాక్ అంటూ వందిమాగధం చేయలేకపోతున్నాను; ఇంద్రుడు చంద్రుడు సకలగుణ సంపన్నుడు అంటూ స్తోత్రపాఠం వల్లించలేకపోతున్నాను; బ్రహ్మరథమని జాజా పూలు జల్లలేక పోతున్నాను; అడుగులకు మడుగులొత్తలేకపోతున్నాను; పత్రి ఛత్రాలు పట్టలేకపోతున్నాను, వింజామరలు వీచలేకపోతున్నాను; బాకా భజంత్రీలు వాయించలేకపోతున్నాను; చెయ్యెత్తి నమస్కరించలేకపోతున్నాను; పాదాభివందనం చేయలేకపోతున్నాను: వినయ విధేయతలు ప్రదర్శించలేకపోతున్నాను పొగరుతో అనడంకాదు; అహం, అసహనం, అసూయ అంతకంటే కానే కాదు— పుట్టి పెరిగిన రాజకీయ వాతావరణం అటువంటిది!

నువ్వు ఏమైనా చేయగలవు; ఏమైనా కానివ్వగలవు; ఎవర్నయినా కొనగలవు; విరోధిని హితుణ్ణి చేసుకోగలవు శత్రువును మిత్రుణ్ణి గావించుకోగలవు; అవమానించగలవు, అవసరమైనపుడు అప్తుల్ని చేసుకోగలవు; వ్యతిరేకుని పతివంగావించగలవు, అనుకూలుణ్ణి అందలం ఎక్కించగలవు; పైనున్నవాణ్ణి క్రిందకులాగగలవు, క్రిందున్నవాణ్ణి పైకిఎక్కించగలవు; రాజ్యం నీది, రాజకీయవాదులు నీవారు, నీమాటే వేదవాక్కు. నీకాటే రాజశాసనం నువ్వే సత్యం నిత్యం నిజం సర్వస్వం; నీ ముందు విలువలు వ్యక్తిత్వాలు, పదవులు హోదాలు, అధికారాలు అదంతా బట్టాల శాసనాలు, సింహాసనాలు కేవలాలు అన్నీ దాసోహమే! నీ ముందు ప్రజాస్వామ్యం ఒక మిథ్య. ప్రజలొక మిథ్య. ఎన్నికలొకమిథ్య, ఓటొకమిథ్య— ఇవన్నీ నీ కాసుగోలు వస్తువులే! ప్రజలు నువ్వే. ఎన్నికలునువ్వే, అభ్యర్థులునువ్వే, ఫలితం నువ్వే. ప్రభుత్వమూ నువ్వే, ప్రభువూనువ్వే. రాజ్యంనీదే, అనుభవమూ నీదే. ధనరాజకీయమా! నీ వైభవం ఎంత కాలమో, నీ పెత్తనం ఎంతకాలమో, నీ చెలాయింపు ఎంతకాలమో, నీభోగం ఎంతకాలమో, నీ రాజీంపు ఎంతకాలమో, నీ పూజింపు ఎంతకాలమో, నీ జీవితమెంత కాలమో —కానివ్వు! కానివ్వు!!

ఇది నా ప్రార్థనకాదు, నా గోడూకాదు— ఒక మధ్యతరగతి మేధావి ఆవేదన ఆక్రందన!

ఎలక్షన్ ప్రచారానికి హెలికాప్టర్లయితే?

ఈసారి ఎన్నికల ప్రచారం ఎట్లా వుండబోతుంది అనుకుంటే నా వూహకు చిత్రవిచిత్రమైన ఆలోచనలు కలుగుతున్నాయి. ఈసారి పార్లమెంటు పోటీలు సామాన్యంగా వుండవు; అభ్యర్థులూ అసామాన్యులు. ఎలక్షన్ ఖర్చు వేలనుండి లక్షలకు, లక్షలనుండి కోట్లకు ఎగిరి గంతు వేసివుంది తప్పేకాదు వందలకొలది కార్లు తదితర వాహనాలు కావాలి; కోట్లకొద్ది

—తరువాత 7 పేజీలో

జమీన్‌రైతు

సమ్మెకు ఇదా సమయం?

ఎన్నికలవంటి అత్యవసర అనివార్యపు కార్యభారం ఏర్పడి నపుడు ఎన్. జి. ఓ. లకు; పరీక్షలు సమీపించినపుడు అధ్యాపకులకు తెగులు పుట్టేట్టుంది. కొట్టకుండ తిట్టకుండ శ్రమపడకుండ సమ్మె బెదరింపుతో కోర్కెలు సాధించుకోడానికి ప్రభుత్వానికి ప్రాణసంకట మైన సమయం సరైందనే అభిప్రాయం వారి మనసులో నాటుకొని పోయింది.

వృత్తిపరంగా వీరు వూరుకోరు; తీర్మానాలు, రాయబారాలు, ఆందోళనలు జరుపుతూనే వుంటారు; కాని అది పట్టువిడుపులుగా వుంటుంటుంది; మరీలాగితే తెగిపోతుందనేభయంతో వ్యవహరిస్తుంటారు. ఎటూ ఏదోఒక ఎన్నిక ఎప్పుడో ఒకసారి రావాలికాబట్టి, తాము లేకుంటే అవి జరగడానికి వీలులేదుకాబట్టి, సమయంచూచి పెట్టెలుదించు తారు; బిర్రబిగుసుకు కూర్చుంటారు; కోర్కెలజాబితాను పెద్దదిచేస్తారు; సమ్మెతేది ప్రకటిస్తారు; ప్రభుత్వం కాళ్ళబేరానికి రాకతప్పదని బెట్టు చూపుతారు. ప్రభుత్వమూ అంతే. ఉద్యోగులుగాని, అధ్యాపకులుగాని వారి సమస్యలను తనదృష్టికి తెచ్చినపుడు వాటి సాధ్యాసాధ్యాలను గూర్చి పరిశీలించి, చర్చించి, తీర్చతగినవాటినైనా వెంటనేతీర్చకుండా ఏండ్లు పూండ్లు నానవేస్తుంది; గోటితోపోయేది గొడ్డలిదాకా తెచ్చుకుం టుంది. దీనిరోగం ఇదీ! ఇరువురి వైఖరుల వల్ల ప్రభుత్వ నిత్యపాలన కుంటుపడుతుంది, తరచుగా ప్రజలు ఇబ్బందులకు గురి యవుతారు, ప్రదర్శనలు-ధర్నాలు-నిరాహారదీక్షలవల్ల ప్రభుత్వ పట్టు సడలుతున్నది, వుద్యోగులంటే వ్యతిరేకభావం ఏర్పడుతున్నది

ఈసారి ఎన్. జి. ఓ. ల కోర్కెలజాబితా పెద్దదే-27. అందులో ఇతర అనేకసమస్యలతోబాటు అలవెన్సు పెంపకం, బోనసు వగైరాలుకూడా వున్నాయి. ఉద్యోగులు కోరుతున్న అలవెన్సు ఇచ్చేట్టయితే నూరుకోట్లరూపాయలు అదనంగా కావాలట. ఇంత భారం రాష్ట్ర బడ్జెట్‌మీద అదనంగా పడేటప్పుడు దాన్ని గూర్చి ప్రభుత్వం లోతుగా ఆలోచించవలసిన బాధ్యత వుంటుంది, వనరులను వెతుక్కో వలసిన అవసరమూ వుంటుంది. అటువంటప్పుడు క్షణాలమీద నిర్ణయం తీసుకోమనడం ఏమిభావ్యం? ఎన్నికలు ఎదుర్కొంటున్న సమయంలో ఇటువంటి ఒత్తిడి గొంతుమీద కత్తిపెట్టి ఏమిచెప్తావ్ అన్నట్లుగా వుందదా? బోనస్ కోర్కెలోని సమంజసత్వం ఏమిటో బోధపడడం లేదు. ప్రభుత్వమనేది ఏమైనా లాభసాటి పరిశ్రమా? లేక వ్యక్తిగత మైన సంస్థా? ప్రభుత్వోద్యోగులకు ఇతరవర్గాల ప్రజలకు లేని సౌక ర్యాలు, లాభాలు అనేకం వున్నాయి. అవి చాలక బోనస్ కూడా ఇవ్వమని కోరడం భావ్యమా?

అధ్యాపకుల సమస్యలూ అనేకం వున్నాయి; ఏళ్ళతరబడి పరిష్కారంగాకుండా వుండేవికూడా వున్నాయి. అయినా ఎన్. జి. ఓ. లు గాని, అధ్యాపకులుగాని ఎన్నికలు, పరీక్షల సమయంలో సహాయనిరాకరణ చేయడం, సమ్మెకు పూనుకోవడం వారు ప్రభు త్వాన్ని లొంగదీసుకోడానికి వుద్దేశించే కార్యక్రమాలుగా భావించవచ్చు గాని, వాస్తవంగా అపకారం చేస్తున్నది, నష్టపరుస్తున్నది, ద్రోహంచేస్తున్నది ప్రజలకే- నిస్సందేహంగా ప్రజలకే! ఎన్నికల కార్యక్రమం కుంటుపరచడం, రాత్రింబవళ్ళుచదివి పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులు అవి వాయిదాపడ్డాయంటే వారి మనోనిబ్బరం ఎంతగా దెబ్బతినిపోతుందో? మరలా పరీక్షలవరకు వేచివుండాలంటే ఎంతశ్రమ, ఎంతఖర్చు, తల్లిదండ్రులకు ఎంతకిష్టం? ఎన్. జి. ఓ. లు, అధ్యాప కులు వెంటనే పోరాటధోరణికి స్వస్తిచెప్పి, సామరస్యవాతావరణాన్ని కల్పించడం అవసరం.

కాలం గడ్డుగావుంది; జీవితంగడపడం కష్టంగావుంది; వేతనం వేలల్లో కనపడవచ్చుగాని, అవసరాలకు అది ఒకమూలకు రావడం లేదు. లంచగొండులకుతప్ప నెలజీతగాళ్ళ పరిస్థితి దుర్భరం. ప్రభుత్వం వారిపట్ల సానుభూతితో వ్యవహరించి, చేయగలిగినంత సహాయంచేసి ప్రతిష్టంభనకు స్వస్తిచెప్పాలి. వారి ఇతర సమస్యల విషయంలోకూడా అవగాహనతో వ్యవహరించి న్యాయమైన కోర్కెలు ఆలస్యం లేకుండా తీర్చడం అవసరం.

జమీన్‌రైతు

25-4-1941

12 పేజీలు అణా

బెంజమిన్ దొరసానిగారికి వీడ్కోలు

నెల్లూరు పురమందిరమున అమెరి కన్ ఆస్పత్రి సూపరింటెండెంటుగావుండి మహారు 50 ఏండ్లుగా నెల్లూరు జిల్లా వాసులకు అత్యంత సహాయకారిగా వుండిన మిస్ యల్ ఎ బెంజమిన్ దొర సానిగారికి నెల్లూరు పౌరుల తరఫున 20-4-41తేదిన గొప్పవీడ్కోలుసన్మా నము నెల్లూరు వి. ఆర్. కాలేజీభవనంలో జరిగెను. సన్మాన సభకు శ్రీ ఆమంచర్ల కృష్ణారావుగారు అధ్యక్షత వహించిరారు. జిల్లా మెడికల్ ఆఫీసరు కాప్టెన్ దయానందరావుగారు బెంజమిన్‌గారి ఛాయాచిత్రమును బహిర్గతమొనర్చుచూ గత 50 ఏండ్లుగా ఆమెచేసిన మానవసేవనుగ్గడించిరి. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి గారు సన్మానపత్రమును సమర్పించిరి. సభలో శ్రీ టి. వి. రత్నం, ఓ. వి. వెంకటరావు, ఒంగోలు వెంకటరంగయ్య, ముంగమూరు సుబ్బారావుగార్లు మున్నగు పురప్రముఖులు బెంజమిన్‌గారి సేవను గురించి స్తుతించిరి.

నెల్లూరు ముచ్చట్లు

కొత్తహాలు

కొత్త హాలు విషయంలో సాహెబు

50 ఏళ్ల క్రితం ఈ వారం

గారు డిస్ట్రిబ్యూషన్ హడావిడిలోపడి హాలు మంచిచెడ్డలు గమనించడంలేదు. స్త్రీలగేటువద్ద అపచారాలు జరుగుతున్నవని ఇదివరకొకమారు స్వయంగా వారికి నివేదించాము. ఇప్పుడు తిరుగా అట్టి కంప్లెయింట్లే వస్తున్నవి. స్త్రీల గేట్లవద్ద జరిగే అక్రమాలేమిటో వెంటనే విచారించి తగు ఏర్పాటు చేయాలి. లేకుంటే విషమిస్తుంది. ఇది రెండో వార్నింగ్ సుమా!

దశయ్య

బెజవాడరామచంద్రారెడ్డిగారి సెనేట్ ఎన్నిక విషయంలో కాంగ్రెస్ అభ్యర్థి విదవాని మొకటి ఓట్లు బెజవాడ రామచంద్రారెడ్డిగారికి ఇవ్వవలసి ఉని కాంగ్రెస్ లేనావని తెలిపి ఒకరు వ్రాస్తున్నారు. దీని కొంతవరకు విమర్శిదామని అవిలేఖరికి మనవి.

నేటిపరిస్థితుల్లో కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టడం వారికి ఎవ్వరూ సరిగా పని చేయక ఓడిపోవడం దారుణాకరం. అసలు నిలబెట్టకుండడమే బాగు- నేదేదరా?

గూడూరు మీరాబాయి

19 తేది వ్యాయామ మండలివారు మీరాబాయి నాటకాన్ని ప్రదర్శించిరి. హెగడ్డలందారు. ఇందలి వసూలు వ్యాయామ పోటీకి, రాత్రి పాఠశాలలకు, నగర జ్యోతికి ఇప్పలెట్టనర్దే శించుట స్తుత్యర్హము

వినాయకహాలు

వినాయకహాలు మేనేజిమెంటు కోర్టు కమీషనరు శ్రీనివాసులునాయుడు (? లీడరు) గారి చేతిలో నడుస్తున్నది. వీరి హయాంలో హాలుశైలక హౌదు లోపం స్త్రీ పురుషుల మధ్య తడికెలు కట్టించి వేరుచేయడం స్త్రీలకు ప్రత్యేక బుకింగ్ ఏర్పాటు చేయడం స్తుతించ తగిన విషయం

ప్రభుత్వోద్యోగుల బ్లాక్‌మెయిల్‌కు లొంగవద్దు!

లోకసభ ఎన్నికలు జరుగనున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెకు పూనుకోవడం క్షంతవ్యంకాని నేరం. మామూలురోజుల్లో మౌనంగావుండి ఎన్నికల ప్రకటన వెలువడగానే సమ్మెకు దిగడం ఇటీవలి కాలంలో ఉద్యోగులకొక అలవాటు అయిపోయింది. ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్‌చేసి మెడలు వంచి, తమకోర్కెలు తీర్చుకోవచ్చు ననుకుంటున్నారు వీరు. ఎన్జీఓలు, రెవిన్యూ సర్వీసు సభ్యులు, పంచాయతీరాజ్ ఉద్యోగులు, ప్రభుత్వ నర్సులు, ప్రభుత్వ రోగులు వీళ్ళంతా, టీచర్లు... ఇట్లా వరస పెట్టి సమ్మె బెదరింపులు చేస్తున్నారు.

ప్రభుత్వోద్యోగులంటే సమాజంలో ఉన్నతాదాయవర్గమనే అభిప్రాయం వుంది. జీతంకంటే గీతం ఎక్కువ సంపాదించే వారి సంఖ్య పెరుగుతూంది. సుఖప్రదమైన జీవనమార్గం కల్గిన వీరు తమ అవినీతితో, అలసత్వంతో, సోమరితనంతో తమ ఆఫీసులకొచ్చేవారిని వేధిస్తూ ప్రజల ఈసడింపుకు గురైవున్నారు. ఇప్పుడు ఇంకా జీతాలు పెరగాలని, సౌకర్యాలు కావాలని వీరు సమ్మెకుదిగితే, ప్రజలకు మరింత దూరమైపోతారు; ఏహ్యభావానికి గురౌతారు.

ఉద్యోగుల ఒత్తిడికి లొంగి ప్రభుత్వం ఏదైనా రాయితీలు ప్రకటిస్తే, వాటివల్ల కార్మికుల ప్రయోజనం నెరవేరుతుందేమో తప్ప, భవిష్యత్‌లో ఎన్నో వివత్కర పరిణామాలు సంభవిస్తాయి తమ స్వార్థం తప్ప, దేశంసంగతి పట్టించుకోని ప్రభుత్వోద్యోగుల బ్లాక్‌మెయిల్‌కు ప్రభుత్వం లొంగకూడదు.

నెల్లూరు —ఎస్. రాఘవేంద్రరావు

గోడల గోడు!

ఎన్నికలొచ్చాయంటే గోడలకి గిరాకీ! ఎంతో ఖర్చు పెట్టి వేయించుకున్న వెల్ల తెల్లారేసరికి ఖరాబైపోతున్నది. ఇళ్ళ యజమానులకిది గుదిబండ. అక్షరాస్యతా ఉద్యమ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యయప్రయాసలకోర్చి ప్రభుత్వ కార్యాలయాల కాంపౌండు గోడలపై రకరకాల నినాదాలు వ్రాయించింది. ఇవన్నీ ఎన్నికల ప్రచారపు వ్రాతలకి బలైపోతాయా? ఏదేమైనా, ఈవిషయంలో ప్రభుత్వం ఇకనైనా ఒకచట్టం తేవడం ఎంతైనా అవసరం.

నెల్లూరు —ఎస్. ఎస్.

జమ్మాలి

అక్కినేనికి అభినందనలు

భారతీయ సినిమారంగానికి సేవచేసిన వారికి గుర్తింపుగా భారతప్రభుత్వం ప్రదానంచేసే దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు నటసామ్రాట్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావుగారికివ్వడం ఎంతైనా ఆనందించదగిన విషయం. చిత్రపరిశ్రమ మద్రాసునుండి హైదరాబాదుకు తరలడానికి కృషిచేసిన ప్రముఖుల్లో ఆయన ఒకరు. అక్కినేనికి నా అభినందనలు.

బుచ్చిరెడ్డిపాలెం —కొప్పర్తి జనార్దన్.

నీళ్ళురాని కొళాయిలు

వచ్చలంపిరిలో లక్ష రూపాయల ఖర్చుతో నిర్మించిన నీళ్ళ టాంకు వుంది. కానీ ప్రయోజనం ఏమిటి? రోడ్డుకి కొంచెం ఎత్తులో ఉన్న ఇండ్ల కొళాయిలలో పూటకొక బిందెడైనా మంచినీళ్ళు రావడంలేదు! కమీషనర్‌గారు ఈ సమస్యపై దృష్టి సారించి, నీళ్ళు ఇవ్వాలి.

నెల్లూరు —వి. వి. సుబ్బారాయుడు

సిటీ బస్సుల్లో స్త్రీలకు సీట్లు

స్త్రీల బాధ అర్థం చేసుకున్న అధికారులు తీసుకున్న చర్యవల్ల సిటీ బస్సుల్లో స్త్రీసీట్లనువేసినా ఆక్రమిస్తున్నారు. ఇది జమీన్‌రైతు వారికి వచ్చినప్పటిదే. ఈ ఏర్పాటు రద్దీవేళల్లో రద్దవకుండా చూడాలి మరి.

నెల్లూరు —యస్. పద్మ.

"నెల్లూరుకు ఒక మ్యూజిక్ కాలేజి మంజూరు చేయండి!"

—ముఖ్యమంత్రికి శ్రీ గోపాలరెడ్డి సూచన

నెల్లూరులోని శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో బాలబాలికలకు సంగీత నృత్య శిక్షణా తరగతులు, సంస్కృత బోధనా తరగతులు నిర్వహించాలని స్కూలు కమిటీ నిర్ణయించింది. ఈ తరగతులు స్కూలువేళల్లో వుంటవు; స్కూలుకు సంబంధము వుండదు. ప్రతిసాయంకాలం జరుగుతాయి బాలికలకు మాత్రం వుద్దేశించిన ఈ తరగతులలో బయటవారు చేరవచ్చు, స్కూలు విద్యార్థినులూ చేరవచ్చు. సంగీత నృత్య కళలను, సంస్కృత భాషాభివృద్ధిని కాంక్షించి ప్రవేశ పెడుతున్నందువల్ల, ట్యూషన్ ఫీజు నామమాత్రంగా వుంటుంది. కస్తూరిదేవి విద్యాలయం కమిటీ అధ్యక్షుడు, కళాభిమాని డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారనే విషయం పాఠకులకు తెలుసు.

గోపాలరెడ్డిగారు ఆ మధ్య హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ జనార్థనరెడ్డిని కలుసుకున్నపుడు ఒక కోర్కె కోరారట. అందరూ మెడికల్ కాలేజి, ఆ కాలేజి, ఈ కాలేజి అని అడుగుతున్నారు; నేను సంగీత నృత్య కళాశాల అడుగుతున్నాను; ఇవ్వండి. అని అడిగారట. విజయవాడ, రాజమండ్రి వగైరా అన్నిచోట్ల వున్నాయని నెల్లూరులోనే లేదని, ఇది పెద్ద కొరత అని గోపాలరెడ్డిగారు వెలిబుచ్చారట. దానికి శ్రీ జనార్థనరెడ్డి కోటలో మ్యూజిక్ స్కూలు వున్నదిగదా అన్నారట. నేనడుగుతున్నది నెల్లూరుకు మ్యూజిక్ కాలేజి అని గోపాలరెడ్డిగారు సమాధాన మిచ్చారట.

కోటలో మ్యూజిక్ స్కూలు వుండేది నిజమే. దాని ప్రతుకు పెట్టావుండేది మెన్నొకరోజు 'ఈనాడు' పత్రిక అరచే

సింహపురి

సింది. అక్కడి వీణలు, మృదంగాలవంటి సంగీత వాద్యాలు బూజుపట్టి పోయాయట; బోధకులు లేరు, స్కూలు జరగడంలేదు అటువంటి స్కూలులో సంతృప్తిపడమనా జనార్థనరెడ్డిగారి వుద్దేశ్యం?

నెల్లూరులో మ్యూజిక్ కాలేజికి శ్రీ కస్తూరిదేవి విద్యాలయం అన్నివిధాల అనువుగా వుంది. సంగీత నృత్య శిక్షణకోసం రవీంద్రుని పేరుతో ప్రత్యేక ఆడిటోరియం వుంది; భవనాలున్నాయి; విశాలమైన స్థలం వుంది. జనార్థనరెడ్డిగారు దీన్నిగూర్చి శ్రద్ధగా ఆలోచించి నెల్లూరుకు మ్యూజిక్ కాలేజి మంజూరు చేయటం సులభమే కాదు, శాశ్వతోపయోగకరంగాకూడా వుంటుంది.

ఉచితంగా జైపూరు పాదము, కాలు

బెంగుళూరులో కొత్తగా నెలకొల్పబడిన అంగవికలుర కేంద్రంవారు కాళ్ళు కోల్పోయిన వారికి జైపూర్ పాదాలు, కాళ్ళు ఉచితంగా ఇస్తారని, లబ్ధిదారులకు మూడు నాలుగు రోజులపాటు ఉచితంగా భోజనము, వసతికల్పిస్తారని, అవసరమైనవారు తమపేర్లు నమోదుచేసుకొంటే వారిని బెంగుళూరులోని ఆ కేంద్రానికి పంపగలమని రోటరీ గవర్నర్ శ్రీ జె. పి. రెడ్డి తెలియజేస్తున్నారు.

బెంగుళూరు రోటరీక్లబ్బు ఆధ్వర్యంలో 819 రోటరీ జిల్లా చేర్మెన్ శ్రీ జి. ఎం. రో సార్థకమైన ఈ సేవా కేంద్రాన్ని ప్రారంభించారట. నిజంగా ఇటువంటికి కావల్సి కేంద్రాలే ఇంతటి సత్కార్యాన్ని చేపట్టిన రోటేరియన్ శ్రీ రో ఆ కృషికి దోహదమిస్తున్న రొటేరియన్ శ్రీ జె పి రెడ్డి అభినందనీయులు.

సీజనొచ్చేసింది!

సత్యవేటి శ్రీకాంత్

ప్రజాస్వామ్యం
పరిహాసభాజనమై,
జనంమీదికి అకాలంగా
దూకింది బ్యాలెట్ సీజన్!
నినాదాలు సునాదాలై
గోడలకి గొంతులొచ్చాయి!
డబ్బు మంచినీళ్ళప్రాయమై
వాడల్లో ప్రవహించే
ప్రచార సంరంభ దశవు
కులమత విద్వేష క్రతువు
విచ్చేసింది మళ్ళీ...
ఇక నమలండి రోజూ రా
రాజకీయమనే జర్దాకిళ్ళీ!

ఆల్విన్ షోరూం

నెల్లూరులో ఆల్విన్ వుత్పత్తులన్నీ ఒక్కచోట లభ్యమయ్యే షోరూం ఇంతవరకు లేదు. ఆ కొరతను శ్రీ వి. ఎస్. శరత్చంద్రారెడ్డి, వసంత కుమారరెడ్డిగారలు తీర్చారు. ఆర్. టి. సి. బస్‌స్టాండుకు దక్షిణంగా ట్రంకు రోడ్డుకు అనుకొని కొత్తగా పద్మావతి ఎంటర్ ప్రైజెస్ పేరుతో నెలకొల్పబడి ఆల్విన్ జనరల్ మేనేజరు శ్రీ సి. ఆర్. కె. రెడ్డిచే 10 తేది ప్రారంభించబడిన ఆల్విన్ షోరూంలో ఫ్రిజ్‌లు, ఫర్నిచర్, గడియారాలు, వాటర్ కూలర్లు, డీప్ ఫ్రీజ్‌లు, ఏసీలు అన్నీ ఒకేచోట లభ్యమవుతాయి షోరూం విశాలమైనదేకాదు, అత్యంత ఆకర్షణీయంగా, రోడ్డునపోయేవారి కన్ను విధిగా తనమీద పడేట్లుగావుంది.

జయోస్తు! విజయోస్తు!!

ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం

నెల్లూరు టౌన్ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎంపికైంది. అధ్యక్షుడిగా శ్రీ బి. సత్య

—తరువాయి 10 పేజీలో



నెల్లూరు ఆర్. టి. సి. బస్టాండు దక్షిణపువైపు ట్రంకురోడ్డులో కొత్తగా నెలకొల్పబడిన పద్మావతి ఎంటర్‌ప్రైజెస్‌వారి ఆల్విన్ షోరూంను ప్రారంభిస్తున్న ఆల్విన్ జనరల్ మేనేజర్ సి. ఆర్. కె. రెడ్డి, ఆయనకు కుడివైపు వున్న వ్యక్తి ప్రాంతీయ మేనేజరు జి. ఎ. రెడ్డి.

సణుగుడు

శబరిమలై స్వామి ఆలయ పవిత్రత ప్రచారానికే పరిమితం!

కోరినకోరికలు కోరగానే తీర్చే భగవంతుడి కోసం భక్తులు చేసిన అన్వేషణ ఫలితంగా పరివారంలోకి వచ్చిన శ్రీ శబరిమలై స్వామిని నేనూ దర్శించి వచ్చాను. భగవదారాధనలో భక్తితత్వం, పారమార్థిక చింతన, ఆధ్యాత్మిక భావం, మానసిక ప్రశాంతత వంటి లక్షణాలు కనుమరుగై 'శక్తి' 'మహిమ'లు ముందుకు రావడం కారణంగా 'ముప్పదిమూడుకోట్ల' దేవతలను మూలకునెట్టి, లైమ్‌లైట్‌లోకి వచ్చిన భగవత్స్వరూపుడు శ్రీ స్వామి అయ్యప్ప.

పదేళ్ళ ఇవతల ఆంధ్రదేశంలో, మరీ ముఖ్యంగా నెల్లూరులో అయ్యప్పభక్తుసంఖ్య ఎంతగా పెరిగిపోయింది ప్రత్యేకంగాచెప్ప నవసరంలేదు. అయ్యప్ప పదేళ్ళనాడు పుట్టిన దేముడుకాడు తరతరాలుగా మలయాళీం ఆరాధనకు నోచుకున్నవాడే కాని ఎందువల్లనో ఆయనమహిమలు హఠాత్తుగా వాడవాడలా, ఊరూరా, ఇంటింటా మార్మోగిపోయి, అనికుడన్న ప్రతివాడూ అయ్యప్ప దర్శనం చేసుకొని తీరాల్సిందేనన్న భావం ప్రబలిపోవడంతో, శబరిమలైకి దారి దేశానికంతటికీ తెలిసింది. తిరుపతి వెంకన్నవంటిదేముళ్ళు వరదానం చేయడంలో టెక్కొట్టుపంచే కాంగ్రెస్ అధిష్టానవర్గంమాదిరి వాయిదాలు వేస్తుండంలో, 'ఇన్‌స్టాంట్ కాఫీ'స్టయిల్ వరాలిచ్చే దేముడికోసం ఈ కంప్యూటర్ యుగం భక్తులు చేసిన అన్వేషణా ఫలితమే ఈ అయ్యప్పస్వామి అనుకుంటాను.

ఈ ఆలోచనాధోరణివల్లనే అంతరంగికము, మానసికమూ అయిన భక్తిభావాన్ని బహిర్గతపరచడమూ అలవాటైంది. ఎంత విస్తృతంగా, నిష్ఠగా, తీవ్రంగా, తమ

డోలేంద్ర

కున్న భక్తినిప్రదర్శిస్తే స్వామి అనుగ్రహానికి అంత బాగా పాత్రులు కాచ్చుననే ఆశతో, అయ్యప్పస్వామి పూజావిధానాన్ని ఎవరికితోచినరీతిలో వారు రూపొందించుకుంటున్నారు. ఫుల్ వాల్యూమ్‌లో మైక్ అమర్చి, గొంతు చించుకొని కేకపెట్టేకవ్వు 90 డెసిబెల్ల ఎత్తులో కొండపై కూర్చున్న స్వామికి వినిపించదేమో ననే ఆతురంతో, ఇరుగుపొరుగు వారికి రాత్రింబవళ్ళు నిద్రలేకుండా చేస్తున్నారు నల్లపంచలుకట్టి చొక్కాలు తీసివేసి, శరీరాన్ని కుష్కింప చేసుకొని,

—తరువాయి 8 వ పేజీలో

గూడూరు ఆస్పత్రికి మంచిరోజులొస్తున్నాయి!

స్థానికంగా 'పహా'నాయకులున్నా తానుమాత్రం తలదాచుకోను నీడలేని నిర్భాగ్యురాలివలె దీనంగా, దయనీయంగా దరిద్రంతాండవిస్తూ కునారిల్లుతున్న గూడూరు ప్రభుత్వ ఆస్పత్రికి శాపవిముక్తి కల్గించారు ఎమ్మెల్యే శ్రీ పత్రా ప్రకాశరావు. నోట్లో నాలుకలేనట్లు కన్పిస్తూనే, వినయంగా వడిగి వడిగి నడుస్తూనే పెద్ద పెద్ద తలలు పట్టుకోలేని పనిని తాను పూర్తిచేశానని నిరూపించుకుంటున్నారు శ్రీ ప్రకాశరావు.

ఈ ఆస్పత్రిని అభివృద్ధిపరచి, 76 పడకల స్థాయికి పెంచి, కొత్త భవనాలు కట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 76 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర వైద్య విధానపరిషత్ కమీషనర్ శ్రీ చంద్ర ఆస్పత్రి నెంబర్లీందుకు అనుమతిస్తామని కమీషనరు ప్రకటించారు.

గూడూరు హరిజనవాడలో అంబేద్కర్ జయంతి

గూడూరు టౌన్‌లోని అశోక్‌నగర్ హరిజనవాడలో 14 తేదీ భారతరత్న

జిల్లావార్తలు

అంబేద్కర్ శతజయంతి సభ జరిగింది. సబ్ కలెక్టర్ శ్రీమతి శ్రీలక్ష్మి అధ్యక్షత భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్‌తోపాటు అది పురాణాలు వ్రాసిన వ్యాస, వాల్మీకి మహర్షులు సైతం దళితులేనని మాట్లాడారు. శ్రీ ఎం.వి. రమణయ్య వందనాలు చెప్పారు.

రాపూరు తీగ దొంగలకు పోలీసు రక్షణ

రాపూరు మండలం తూమాయి గ్రామంలో విద్యుత్ తీగలు దొంగలించిన వారిని స్థానిక పోలీసులు కంటికి రెప్పలా కాపాడుతున్నారని వదంతి. పరిసర గ్రామాలలో కరెంట్ వైర్లు కత్తిరించి, రాపూరులోని ఒక పాత ఇనుము వ్యాపారికి అమ్ముతుండగా వీరు పట్టుబడ్డారట. అయితే నాయకులు కొందరు వచ్చి, వారిని అప్పటికప్పుడే విడిపించినట్లున్నారు. ఆ తర్వాత పోలీసులు మళ్ళీ వారి జోలికి పోలేదు; అరెస్ట్ చెయ్యలేదు. కేసు పెట్టలేదు. దొంగలకు పోలీసు స్టేషన్లే రక్షణ కేంద్రాలై పోతున్నాయి;

పోలీసు కస్టడీలో రాపూరు కుంకుడుకాయలు

రాపూరు మండలంలోని మద్దూరుపల్లిలో శ్రీమతి నెల్లూరు శర్మిష్ఠమ్మకు చెందిన పొలంలో, గిరిజన సేవా సహకార సంస్థ సేకరించిన లారీలోడు కుంకుడుకాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వెలిగొండ రిజర్వు ఫారెస్టులో శ్రీమతి శర్మిష్ఠకు 200 ఎకరాల భూమి ఉండేది. కాని అటవీ సంరక్షణ చట్టం క్రింద ప్రభుత్వ స్వాధీనమైపోయింది. గిరిజన సేవా సహకార సంస్థ ద్వారా ఈ పొలంలో కుంకుడు కాయలు, ఇతర అటవీ ఫలసాయాలు సేకరిస్తున్నది. నాలుగేళ్ళనుంచి ఇదే తంతు జరుగుతున్నా, ఈసారి మాత్రం శ్రీమతి శర్మిష్ఠమ్మ గ్రామస్థుల సహకారంతో సహ

—తరువాయి 8వ పేజీలో

ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభ

దేశస్థాయిలో 'గేట్' (గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్) ఈ సంవత్సరం నిర్వహించిన పరీక్షలో విద్యానగర్ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన



ఎన్. శంకర్

ముప్పైమంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడమేకాదు, అందులో 80కి పైగా మార్కులు తెచ్చుకొని తొమ్మిదిమంది ఉత్తీర్ణులు కావడం విశేషం.

ఇంకా చెప్పుకోదగిన అంశం యస్. శంకర్ (మెకానికల్ ఇంజనీరింగుతో ఫైనల్ బి టెక్) 99.77 మార్కులు తెచ్చుకొని దేశంలోనే మూడవ ర్యాంక్ పొందగలిగాడు. అదేవిధంగా వి. మనోహర్ కుమార్ అనే మరో విద్యార్థి 99.16 మార్కులు తెచ్చుకొని ఆరవ ర్యాంక్ పొందారు. యం. టెక్ కోర్సులో చేరగోరే విద్యార్థుల కోసం ఈ 'గేట్' ప్రతి సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తుంటుంది. ఐ.ఐ.టి.లు, ప్రాంతీయ ఇంజనీరింగ్ కాలేజీలు ఇతర ఇంజనీరింగ్ కాలేజీలలో యం. టెక్‌లో చేరే విద్యార్థులకు ఈ 'గేట్' పరీక్షలో ఉత్తీర్ణతవల్ల నెలకు 1800/- రూపాయలు స్టైపెండు లభిస్తుంది.

మూడవ ర్యాంక్ తెచ్చుకున్న యస్. శంకర్ శ్రీహరికోట ఉద్యోగి శ్రీ ఎస్.ఎస్. మణి కుమారుడు. ఇతని విద్యాభ్యాసమంతా శ్రీహరికోటలోనే జరిగింది. రెండువేలా నూటఎనిమిది ర్యాంక్‌లో ఇంజనీరింగుకు సెలక్టయ్యాడు.

విద్యానగర్ ఇంజనీరింగు కాలేజీకి తమ ప్రతిభతో మంచిపేరు తెచ్చిన ఈ విద్యార్థులను, ఆ కాలేజీకి ఉన్నతస్థాయి తెచ్చేందుకు కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాలరెడ్డిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

శేఖర్ మొన్నొకరోజు గూడూరు సందర్శించి వెళ్ళారు. ఈ సందర్భంగా శ్రీ సి.వి. కృష్ణయ్య లక్షరూపాయల విరాళ వాగ్దానం చేయడంతో, టౌన్‌లో ఆయన పేర కట్టబోతున్నారామె. మునిసిఫ్ మెజిస్ట్రేట్ శ్రీ పి. దశరథరామయ్య, టౌన్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ గోపికృష్ణ, శ్రీ టి. శివకుమార్, శ్రీ పార్వతయ్య తదితరులు



హిందూస్తాన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మద్రాసులో ఏర్పాటుచేసిన ఒక సభలో భారతదేశంలో జపాన్ రాయబారి షుంజికొబయాషికి మెమెంటో అందజేస్తున్న ఛాంబర్ అధ్యక్షుడు, నిప్పో అధినేత పి. ఓబులరెడ్డి.

రద్దుచేయమని ఓటేసినవారే స్టే వచ్చినందుకు గంతులేశారు!

కావలి మునిసిపల్ కౌన్సిల్‌ను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని, హైకోర్టు స్టే చేసింది. మునిసిపాలిటీ కమీషనరు పాలన నుంచి మళ్ళీ కౌన్సిలర్ల పాలనకు వచ్చింది.

ఎమ్మెల్యే శ్రీ కలికి యానాదిరెడ్డి మునిసిపల్ ఎన్నికల ఓటమినాటి పరాభవాన్ని తీర్చుకోవడానికి, పట్టుబట్టి ఆరోపణల పత్రాలు శరపరంపరగా సంధించి ప్రభుత్వం చేత కౌన్సిల్‌ను రద్దు చేయించారు. కౌన్సిల్ పాలన కూడా అవినీతి మయమైపోయినట్లుగా, అవకతవకల మయంగా వుండడంతో రద్దు చేయడం కూడా సులువైంది. పై పెచ్చు కాంగ్రెస్‌కు చెందిన మెజారిటీ కౌన్సిలర్లు రద్దుకోరుతూ కౌన్సిల్ చేతనే ఒక తీర్మానం చేయించారు చైర్మన్ పరిటాలనాయుడు ఆధ్వర్యం. కోర్టు స్టే రూపంలో తిరిగి పదవి పొందారు.

స్టే వార్త తెలియగానే కావలి టౌన్‌లో తెలుగుదేశం నాయకులు టపాకాయలు పేల్చి, ఆనందోత్సవం జరుపుకున్నారు. కౌన్సిల్ రద్దు కోరుతూ ఓటు చేసిన కొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లుకూడా వీరితో గొంతు కలిపి, గంతులేయడం యానాదిరెడ్డిగారి దృష్టికి వచ్చిందో లేదో తెలియదు మరి!

కావలి కౌన్సిల్‌కు పునర్జన్మ

వింజమూరు నేత్రశిబిరం

వింజమూరు లయన్స్‌క్లబ్ వారు నిర్వహిస్తున్న ఉచిత నేత్ర చికిత్సాశిబిరంలో 700 మందికి కంటిపరీక్షలూ 118మందికి ఆపరేషన్లూ జరిగాయి. ఈ నెల 15వ

—తరువాయి 8వ పేజీలో

నెల్లూరు చుట్టుపట్ల

విమర్శకుడు

విక్రమార్కుడే!

ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి రాజకీయాల్లో పట్టువదలని విక్రమార్కుడనని మరోసారి రుజువు చేసుకున్నాడు. ఎంత క్రూరమైనా, ఎంత కష్టమైనా, ఎన్నిపాట్లు పడవలసివచ్చినా, ఎందరిని ఎన్ని విధాలుగా ప్రసన్నం చేసుకోవలసివచ్చినా అనుకొన్నది సాధించడం రాజకీయవాదిగా జనార్దనరెడ్డి విలక్షణాల్లో ఒకటి. అదే విధంగా ఎంతటి విరోధితోనైనా, ఎంతటి శత్రువుతోనైనా, ఎంతటి పగవాడితోనైనా అవసరమైతే, మనసువిడిచి సర్దుకుపోయి సమైక్యంగా వ్యవహరించే సున్నితస్వభావమూ వుంది. ఎన్ని శక్తులు అడ్డుపడినా, పాతాళానికి త్రొక్కాలని ఎందరు ఎంతగా ప్రయత్నించినా రాజకీయాల్లో స్వస్థితి నిలుపుకోడానికి జనార్దనరెడ్డిలోని ఈ పట్టుదలపుల స్వభావమే కారణం.

ఒంగోలు, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థుల ఎంపికలో జనార్దనరెడ్డి తన శక్తియుక్తులన్నిటినీ ధారపోసి విజయం సాధించుకున్నాడు. పగ సాధింపు సమర్థనీయమా అనేది ప్రశ్న. కాని శత్రువును ఉపేక్షించి వదలడం రాజకీయవాదికి అనర్హత అవుతుంది. అసమర్థత కూడా అవుతుంది! జనార్దనరెడ్డి స్వభావం తెలియక, హృదయం ఎరుగక, ఆయన్ను అర్థంచేసుకోలేక సుభరతమైన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. జనార్దనరెడ్డి ప్రోత్సాహంతో రాజకీయాలలో కెదిగిన రాజమోహన్‌రెడ్డి- జనార్దనరెడ్డికే వ్యతిరేకి కావడమే కాదు, తన నియోజకవర్గంలోని శాసన సభ్యులను సైతం దూరం చేసుకోవడంలోనే అతను ఎంత అలౌకిక రాజకీయవాదో విదితమవుతుంది. ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తిని కలసుకోవడమే నామోషీ అనుకునే అహంకారిని ముద్దుపెట్టుకోలేనని ముఖ్యమంత్రిని మాత్రం ఎట్లా నిందించగలం? "సెంక్షనలో ఎలక్షన్‌లో మీసహకారం కావాలి" అని ఢిల్లీలో వాడినమాటను ముందుగా ఒంగోలు, హైదరాబాదుల్లో అడిగివుంటే ఎట్లా వుండేదో? శాసనసభ్యులనుకూడా అనుకూలం చేసుకోడానికి ప్రయత్నించివుంటే ఎంత బాగుండేది? ఒక్కమాటలో చెప్పాలంటే రాజమోహనరెడ్డి రాజకీయవాదికాడు అనుకోవాలి!

పుచ్చలపల్లి పెంచలయ్యకు సంబంధించి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డితోటి ఎదిగాడు, ఆయనతోటే మునిగాడు. అందువల్ల చింతలేదు!

ఇంతకూ చెప్పవచ్చేది- చెప్పి దెబ్బదీయడంలో జనార్దనరెడ్డి ఎంతమొనగాడో ఇప్పుడేకాదు గతంలోకూడా అనేకసార్లు రుజువుచేసుకొన్నాడు. 1978 లో చెన్నారెడ్డి క్రింద రెవిన్యూమంత్రిగా తాను తప్ప మరొకమంత్రి జిల్లాలో అడుగుపెట్టకుండా చేసుకున్నాడు జనార్దనరెడ్డి. జనార్దనరెడ్డిని మంత్రిగా తీసుకోకుండడానికి బద్ధవిరోధులైన అంజయ్య, విజయభాస్కరరెడ్డిగారల తరంకాలేదు; రాష్ట్రంలో అనివార్యపు రాజకీయ నాయకుడుగా ఆయనకు సుస్థిరస్థానం కల్పించినవదంతాలివి. కాంగ్రెస్‌లోని అన్ని వర్గాలను సంఘటితపరచి విందుల వినోదాలతో వేమారెడ్డి రామచంద్రారెడ్డిని సులభంగా ఎం. ఎల్. సి గా ఎన్నిక చేయడంలో జనార్దనరెడ్డి రాజకీయ చతురత వెల్లడైంది. 1988 శాసనసభ అభ్యర్థిత్వాలకు సంబంధించి కాంగ్రెస్‌లోని తన ప్రత్యర్థులకు గీపెట్టినా ఒక్క అభ్యర్థిత్వం దక్కకుండా చేసుకోగలిగాడు జి.ప్ర.ప. చేర్మెన్ అభ్యర్థిత్వంలో, మండల అధ్యక్షుల అభ్యర్థిత్వాల్లో తన వ్యతిరేకి అయిన పిసిసి అధ్యక్షుడు శ్రీ వెంగళరావుచేత తన అభ్యర్థులను సెలక్టు చేయించుకోగలిగాడు. ప్రతికూలశక్తుల ప్రతిఘటనమధ్య ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షస్థానాన్ని పొందగలిగాడు. విఫలతకు నిరాశ్చాహపడక చివరకు ముఖ్యమంత్రిత్వం సాధించుకోగలిగాడు. చివరగా— రాజకీయ పరమపద సోపానపటంలో తన జీవిత విరోధియైన నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాము నోట్లో పడేట్లు చేయగలిగాడు!

ఏటి మంచిచెడ్డలను గూర్చి వితర్కించడం, సమర్థించడం, విమర్శించడం మా వుద్దేశ్యంకాదు. రాజకీయాలలో జనార్దనరెడ్డి ఎంత అజేయుడో, అతిశయంకరుడో తెలియజేసే సంఘటనలను వివరించడమే!

కాంగ్రెస్‌పై కోపంతో బిజెపితో స్నేహం?

ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీకి నష్టదాయకంగా ప్రకటనలు గుప్పిస్తున్న శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి వైఖరిపై అధిష్ఠానవర్గం ఆగ్రహంతో మండిపడుతున్నది. మొన్న 28 తేదిన ఉదయం శీనయ్యకు ఢిల్లీకి రమ్మని వర్తమానం అందింది. నెల్లూరు టికెట్టు సంబంధించి చర్చలకోసమే తనను పిలుస్తున్నారని చెప్పి, ఆఘమేఘాలమీద ఢిల్లీకి వెళ్ళిన శీనయ్యకు; అక్కడ రాజీవ్‌గాంధీ పిఎ శ్రీ జార్జి, రావుగారు చల్లగా చెప్పినట్లు, క్రమశిక్షణా సంఘం చేర్మన్ శ్రీమతి మరగతం చంద్రశేఖర్‌ను కలవమని సలహా ఇచ్చాడు.

ఈ వార్తతోనే సగం ఊపిరి పోయిన శీనయ్యకు, మరగతం చంద్రశేఖర్ దగ్గర మరింత అవమానం ఎదురైంది. బాధ్యతారహితంగా ముఖ్యమంత్రిపై ప్రకటనలు చేసినందుకు చీవాట్లు పెట్టడంతోపాటు ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని నోరుమూసుకోకుంటే క్రమశిక్షణచర్య తీసుకోవలసి వుంటుందని హెచ్చరించిందట. తను చెప్పే విషయాను సైతం విన్పించుకోవడానికి ఆమె ఇష్టపడలేదు. "ఇకరావాల వెళ్ళండి" అనడంతో శీనయ్య కుపితమనస్కుడై బయటకు వచ్చేశాడు.

రాజీవ్ గాంధీని కలుసుకొని, జనార్దనరెడ్డిపై ఆరోపణలు చేయడానికి ఆయన

> **నల్లపరెడ్డి శీనయ్య రాజకీయ దిగజారుడికి మరొక నిదర్శనం!**

చేసిన ప్రయత్నమూ ఫలించలేదు. ఆయనకు ఇంటర్వ్యూ ఇవ్వడానికి రాజీవ్ ఇష్టపడలేదు.

శీనయ్యమీద క్రమశిక్షణాచర్య తీసుకోవాలని పిసిసి నేత శ్రీ హనుమంతరావుతో సహా పలువురు రాష్ట్ర నాయకులు ఢిల్లీ పెద్దలకు సలహా ఇస్తున్నారు. ఇంకొక ప్రక్క జనార్దనరెడ్డి మాత్రం ఈ సంఘటనంపై వ్యాఖ్యానించవలసిందిగా విలేఖరులు కోరినప్పుడు "మేమిద్దరం స్నేహితులం, మామధ్య ఎటువంటి గొడవలూ లేవు" అని పెద్దమనసుతో ప్రకటన చేసి, హుందాతనం నిలుపుకున్నారు. కాగలకార్యం గంధర్వులు నెరవేరుస్తున్నప్పుడు కష్టం ఎందుకు?

బిజెపికి మద్దతు?

నెల్లూరు టిక్కెట్ తన అనుంగు అనుచరుడికి దొరకకపోవడంతో, తన సత్తా చూపించడానికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి సిద్ధపడుతున్నట్లు తెలుస్తున్నది. అయితే నేరుగా తెలుగుదేశానికి మద్దతునిచ్చే ధైర్యం లేదుకాబట్టి, లోపాయికారీగా బిజెపి అభ్యర్థిని బలపరచాలని ఆయన నిర్ణయించుకున్నట్లున్నారు. గూడూరు డివిజను మొత్తంమీద బిజెపికి మెజారిటీ తెచ్చి చూపిస్తానని వెంకయ్యనాయుడికి హామీ ఇచ్చారట.

ఈ ముసుగులో గుద్దులాటలెందుకంటే, నేరుగా బిజెపిలో చేరిపోతే పోలేదా? ★

గాలి నాయుడుగారి నీచపు విమర్శ

తెలుగుదేశం మాజీమంత్రి, పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ గాలిముద్దుకృష్ణమనాయుడు మొన్న సూళ్ళూరుపేటలో ముఖ్యమంత్రి జనార్దనరెడ్డి సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మమ్మ పర్యటనను ప్రస్తావించి చేసిన విమర్శ ఆక్షేపణీయంగా, అయోగ్యంగావుంది. ఆమెను షాంపేన్ బాటిల్ సరితో పోల్చడం పరమనీచంగా వుంది రాజకీయ దుష్ప్రచారానికైనా ఒక

—కొరవ 8వ పేజీలో

సర్టిఫికేట్లు పోయినవి

25-4-91 తేది నా బాబాయి పదవ తరగతి, ఐ.టి.ఐ., సర్టిఫికేట్లు, ఎంప్లాయిమెంటు కార్డు ఒక ఫైలులో పెట్టుకొని (ఒక ప్రక్క బ్లూ రంగు, రెండో ప్రక్క తెలుపు) సైకిలుపై గాంధీబొమ్మ వద్దనుండి రంగనాయకులపేట మీదుగా బి టి బి వెళ్ళుండగా దారిలో పడిపోయినవి దొరికినవారు నాకు చేర్చిన తగు బహుమతి ఇవ్వగలను.

ఎ. వి. రమణయ్య
C/o వి. ఆర్. ట్రేడ్‌లింక్స్
అత్తిలోట అగ్రహారం, నెల్లూరు

ప్రకటన

నెల్లూరు టౌను, అత్తిలోట అగ్రహారం కాపురస్తుడు, సి సి సుబ్బరాయుడు అను నేను, ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా-నెల్లూరు టౌను, మునిసిపల్ డోరు నం, 17/87 గల నాబాలాకుస్థిరాస్తిని,19-11-1978న నెల్లూరు కాపురస్తులు శ్రీ బత్తెన విమలాకరరెడ్డి మరియు ఒల్లకూరు వెంకటకృష్ణారెడ్డికి అద్దెకు రిజిస్టరు పత్రిముగ్యారా యివ్వగా, సదరులీజు 18-11-88 తేదికి అంతము కాగా, సదరు లీజుదారులు, సదరు భవనాన్ని (పినాకిని సూపర్ మార్కెటు భవనం) ఖాళీ చేయనందున స్వాధీనము పొందుటకుగాను మరియు బకాయిల వసూలు వగైరాలకుగాను నేను శ్రీ నెల్లూరు సబ్ జడ్జి గారి కోర్టులో ఒ, యస్. నెం. 88/89 దావాను వేయగా, సదరు దావా పెండింగులో ఉన్నది. కాని సదరు లీజుదారులు, సదరు భవన వినియోగమునకు సంబంధించి, చట్టవిరుద్ధముగా, ఇతరులకు సదరు హక్కులను అన్యాక్రాంతము లేక సదరు భవన వినియోగానికి సంబంధించిన విషయములో హక్కులను, ఇతరులకు పరాధీనము చేయ సంకల్పించినట్లు నాకు తెలియవచ్చింది. ఆ విధముగా అన్యాక్రాంతము గాని, పరాధీనములుగాని ఏ విధముగా చేసినప్పటికీ, అట్టి మార్పులు ఏర్పాట్లు చెల్లనేరవు. నన్నుగాని సదరు ఆస్తినిగాని ఏ విధంగాకూడా బద్ధగించనేరవు. అలా చేసిన యెడల దానివల్ల నాకు సంభవించు నష్టకష్టములకు వారంతాకూడా బాధ్యులు కాగలరని, ఇందుమూలకముగా తెలియచేయడమైనది.

సి. సి. సుబ్బరాయుడు
ఫోను నం. 27567

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజి తరువాయి)

ప్రమాణం పుంగారి. కొద్దిరోజులతాలి; మరి ఇంత దిగజారుడు మంచిదికాదు.

రాజమోహన్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్‌వారలను వెంటబెట్టుకొని తిరుగుతున్నది; ప్రజా విజ్ఞాపనపత్రాలేమైనా ఇస్తే వాటిని అందజేస్తున్నది; పెద్దపనులైతే ముఖ్యమంత్రికి నివేదించగలనని చెప్పున్నది ఇందులో అధికార దుర్వినియోగం ఏముంది? ముఖ్యమంత్రి కార్యక్రమ సభల్లో తిరిగేటప్పుడు ఆమె రక్షణకు రాలీ క్రొత్త ఒకరిద్దరు పోలీసు కానిస్టేబుళ్ళ ఎక్కడైనా అనుసరించారేమో మాకు తెలియదు అది అధికార దుర్వినియోగమా? ముఖ్యమంత్రి భార్యకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికిలేదా? 'వి క్యామి తర్డ్' మాదిరిగా సెక్‌లో క్రిందపడ్డ మేనక చెవిరింగును ఐ. ఎ యా. ఓ. బి ఓ యా ఎత్తి అందించినప్పుడు ఈ గాలి నాయుడు గారికి అది ఆక్షేపణగా తోచలేదు, అది కూడా దుర్వినియోగంగా కనపడలేదు!

ఎంత రాజకీయ ద్వేషమైతేమాత్రం ఎంత ఎన్నికల దుష్ప్రచారమైతేమాత్రం అంత దిగజారి మాట్లాడతమా?

పుచ్చలపల్లి కూడా నామినేషన్ వేశాడు!

నెల్లూరు లోక్‌సభాస్థానానికి మొత్తం 20 మంది అభ్యర్థులు 84 నామినేషన్లు దాఖలుచేశారు వారి పేర్లివి—కుమారి కుడుముల పద్మశ్రీ(కాం), డాక్టర్ ఎం. నాగభూషణమ్మ(తె దే), గర్ల లక్ష్మీనారాయణ(బిజెపి). స్వతంత్రులుగా-చెరుకూరు మునలయ్య, మంగళగిరి నానాదాస్, జానకి ప్రసాద్, ఎ. అబ్రహాం, దాసరి యలమంద, నన్నా రవికుమార్, పల్లంపల్లి ఆశీర్వాదం, తలకాయల కోటేశ్వరరావు, పుచ్చలపల్లి పెంచలయ్య, కొండేటి పెంచలయ్య, కె మీరయ్య, కావలి శ్రీనివాసులు, ఎ. రమేష్‌బాబు.

పుచ్చలపల్లి పెంచలయ్య నామినేషన్‌కు కారణం చింపుడుకళ్లం ఆశా లేక శివయ్య ప్రోత్సాహమా?

రాజమోహనరెడ్డి పోటీకి దిగాడు

కాంగ్రెస్ అభ్యర్థిత్వం నిరాకరింపబడిన శ్రీ ఎం. రాజమోహన్‌రెడ్డి ఒంగోలు స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశాడు. ఈరోజు (26 తేది) ఒంగోలుకు వచ్చిన ఆయన అనుచరుల వత్తిడికి తట్టుకోలేక ఈ నిర్ణయం తీసుకున్నట్లుంది. అప్పటివరకు 500 మంది స్వతంత్ర అభ్యర్థులచేత నామినేషన్లు వేయించి, ఎన్నికను నిలిపివేయడానికి అనుచరులు యత్నిస్తుండినారు. 25 తేది ఈ విషయమై పోలీసులతో ఘర్షణకూడా జరగడంతో టౌన్‌లో ఉద్రిక్తత నెలకొని వుంది. కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ వేయకుండా అటకాయిస్తారన్న ప్రచారం సాగడంతో, ఏమి జరుగుతుందోనని అందరూ భయపడిపోయారు.

టిక్కెట్ రాకపోవడం అవమానమే. అంతటి ఆక్రోశంతో ఆత్మాహత్యా సదృశ్య నిర్ణయాలుతీసుకునేకంటే ప్రశాంతచిత్తంతో పెద్దమనసుతో ఆలోచించి అవకాశంకోసం ఎదురుచూడటం మంచిదికాదా. రాజమోహన రెడ్డిగారూ, ఆలోచించండి!

మాగుంట ఊరేగింపు

ఒంగోలు కాంగ్రెస్ అభ్యర్థిగా నియమితులైన శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి 26 తేది ఉదయం 7 గంటలకు ఇండిరా తరఫున నుండి ప్రజ్వలంమైన ఊరేగింపుతో ఒంగోలుకు తరలివెళ్ళారు ఆరు మొదట 300 కార్లు 40 బస్సులు, 20 లారీలు అని అనుకున్నారట. బయల్దేరే సమయానికి అంతకు రెట్టింపు తరలివచ్చినాయి. అమేకాక తమ బంధుమిత్రులూ సంపన్నులు కావడంతో కార్ల జాతు మైళ్ళపర్యంతం కొండపిటి నెలలారులాగా సాగింది

గోపాలరావు నాటిక

గ్రిద్దలూరు గోపాలరావుగారి "జీవిత కథలు" మే 1 తేది సాయంత్రం 6.30 కి టి.వి. లో ప్రసారమవుతుంది. గోపాలరావు వరెనే విమర్శనాదృష్టితో చూడండి!

నీటిమట్టం

కలిగిరి రిజర్వాయరు	18.6 అ.
సర్వేపల్లి ..	11.0 అ.
నెల్లూరు చెరువు	14.1 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు 3672 (పాతవి)	2600-00
.. క్రొత్తవి	2000-00
.. 3674 క్రొత్తవి	2100-00
బి. ఆర్. 34	1950-00
.. 20	1800-00
మొ॥ బియ్యం (పాతవి 70కి)	420-00
.. (కొత్తవి)	280-00
బంగారు సవర (8 గ్రా)	2700-00
వెండి 1 గ్రా.	70-00
మార్కెట్‌యార్డు ధరలు-	
వేరుశనగకాయ (100 కి)	813-00
పెసలు (100 కి)	688-00

★

జిల్లావార్తలు

(5 వ పేజి తరువాయి)

కార సంఘం సిబ్బందిని అడ్డగించింది. రఃకోగా పోలీసులు జోక్యంచేసుకొని, బారికెక్కించిన కుంకుడుకాయలు స్వాధీనం చేసుకున్నారు.

నక్సలైట్ల కిరాతకానికి బలై పోయిన స్వర్గీయ నెల్లూరు వెంకటరెడ్డి ఆస్తిపాస్తివి.

న్యాయ శిబిరం

వి. ఆర్. లా కాలేజి 5 సంవత్సరం విద్యార్థులు సౌత్‌మోపూరు గ్రామంలో 14 తేది ఉచిత న్యాయసహాయ శిబిరం నిర్వహించారు సర్పంచ్ శ్రీ పి దశరథరామయ్య అధ్యక్షతన సభజరిగింది. లా కాలేజి లెక్చరర్లు శ్రీ పి రామశేషయ్య, శ్రీ వి. పెంచలయ్య, శ్రీ వై. వరుణకుమార్ తదితరులు మాట్లాడారు. గ్రామీణ బంధుపయుక్తమయ్యే చట్టాలు, వాటి ప్రాధాన్యత, కోర్టుల పనితీరు, న్యాయపరంగా సమస్యల పరిష్కారం వంటి వాటిపై విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులకు సలహాలందించారు.

గ్రిద్దలూరుకు ప్రసూతికేంద్రం

ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డిగారి నియోజకవర్గంలోని ఈ గ్రామంలో ఆయన వ్యవసాయ మంత్రిగా ఆ గ్రామం వచ్చినపుడు మహిళలకోర్కెపై అక్కడ ప్రసూతికేంద్రాన్ని మంజూరు చేయించగలనని వాగ్దానంచేసారట ముఖ్యమంత్రిగా ఆ ప్రతిష్ఠాపన చేరేదెప్పుడని అడుగుతున్నారు ఆ మహిళలు.

ఏమి చెప్తారో చెప్పండి!

★

ఒంగోలులో నాయకుల వెల్లువ- నెల్లూరులో జనానికి కరువు!

కూడా ఈ 'రహస్యం' బయటకుపొక్కడం వల్ల ముఖ్యమంత్రి అసంతృప్తికి గురైనారట.

శ్రీ సుబ్బరామిరెడ్డి రాజకీయాలకు కొత్త కావచ్చు కాని, రాజకీయవాదులకు కాదు. జిల్లాలో ఏ రాజకీయకార్యక్రమం జరిగినా ప్రతిసారి విరాళం వారిదే. అన్ని పార్టీల నాయకులనూ గుప్పెట్లో పెట్టుకోవడం వారి వ్యాపార విజయ సూత్రం. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి సోదరుని అల్లుడు. రాజకీయంగా కూడా పేరుంది. ఐశ్వర్యంలో మునిగి తేలుతున్నా- వ్యక్తిగతంగా అహంకారం, అహంభావం కన్పించనివ్వని అరుదైన సంస్కారం మాగుంట సోదరుల సొత్తు. తెలియనివారు వారినిచూస్తే ... అని ఊహించనుకూడాలేరు. శ్రీ సుబ్బరామిరెడ్డి వయస్సు 48 సంవత్సరాలు.

నెల్లూరు సీటుకు సంబంధించి శ్రీ జనార్దనరెడ్డి వేసిన ఎత్తుగడ సైతం సామాన్యమైనదికాదు. పుచ్చలపల్లి పెంచలయ్య అభ్యర్థిత్వంపట్ల ఎమ్మెల్యేలలోకాని, కార్యకర్తలలోకాని వ్యతిరేకతలేదు, ప్రతికూలతలేదు. ముఖ్యమంత్రిమాత్రం పెంచలయ్యను గెలిపిస్తే శ్రీనివాసులురెడ్డికి ఒక 'ఎంపీ' తోడుంటాడని, ఆ తోకత్రిప్పితే ఒంటియై ఎక్కడికీ పోలేని పరిస్థితి ఏర్పడుతుందని భావించినట్లున్నారు. అందుకనే ఆయన్ను వ్యతిరేకిస్తున్నట్లు అర్ధరు ఎమ్మెల్యేల చేత ... ఢిల్లీ విమానమెక్కాడు.

పార్టీతో నిమిత్తం లేకుండా కేవలం శీనయ్య నీడలాగావుంటున్న పెంచలయ్యకు టికెట్ ఇస్తే-పార్టీ క్లిష్ట పరిస్థితులలో వున్నప్పుడు ప్లేటు ఫిరాయించే ప్రమాదం లేదా అని ముఖ్యమంత్రి వేసిన ప్రశ్న అధిష్ఠానవర్గాన్ని ఆలోచింప జేసింది. తెలుగుదేశం, శీనయ్యసేన, కాంగ్రెస్ రంగులు పులుముకున్న పెంచలయ్య గత ఎన్నిక ఆ అభిప్రాయాన్ని బలపరిచింది. కాంగ్రెస్ అభ్యర్థి ఒక వ్యక్తిచేతిలో కీలుబొమ్మలాగాకా, రాజీవ్‌గాంధీకి విధేయుడుగా వుండాలన్న సూత్రం ప్రకారం పెంచలయ్యగారికి ఎగిరిపోయాడు. తనకు వ్యక్తిగత అయిష్టం లేదంటూనే సూత్రబద్ధంగా పెంచలయ్యకు ఎసరుపెట్టి తన రాజకీయ చతురతను నిరూపించుకున్నారు ముఖ్యమంత్రి.

కొత్తఅభ్యర్థివిషయంలో సైతం ఆయన రాష్ట్ర జిల్లా ముఖ్యులను అయోమయంలో పెట్టి ఏమి జరుగుతున్నదో తెలియకుండా చేసి, ఆఖరిక్షణంలో 'కుమారి పద్మశ్రీ' ని ఆకాశంనుంచిదించినట్లు ప్రకటింపజేశారు. అయితే ఎన్నికల ప్రకటన వెలువడిననాడే పద్మశ్రీ తన అభ్యర్థి అని ముఖ్యమంత్రికి తెలుసు. రెండువారాల క్రితం పేరులేకుండా మిలిటరీకాలనీవాసిని అభ్యర్థికాబోతుందని జమీన్‌రైతు వ్రాసింది ఆమె గురించే.

నామినేషన్ వేయడానికి సరిపడే వయస్సు (25) మాత్రమే గల్గిన కుమారి పద్మశ్రీ అవివాహిత యువతి; గతంలో ... ఎమ్మెల్యే శ్రీ పసల పెంచలయ్య అనుచరుడు అయిన శ్రీ ... కుమార్తె; బి.ఎస్‌సి బి.ఇడి పట్టభద్రురాలు. తాను అభ్యర్థిని కాబోతున్నానని మొదటినుంచి తెలిసినా, జనార్దనరెడ్డి "ఊ" అనేదాకా ఫోటో తీయించుకునేందుకు సైతం ... లేదు.

. . .

శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి రంగ ప్రవేశంతో ఒంగోలు ఎన్నికల చిత్రం చిత్ర విచిత్ర పోకడలు పోతున్నది. నిన్నటివరకు దేశం అభ్యర్థి శ్రీ నారసింహారెడ్డితో ... మని ... పై వచ్చి పడిపోయాడు ... వ్యాపార ... వత్తి ... వారు సైతం ధనాకర్షణకు లోనై, పరిశ్రమ మహారాజ సర్వయాగయజ్ఞాదికలో ... మాగుంట సుబ్బరామిరెడ్డి అంటున్నారు.

రాజమోహనరెడ్డి అభ్యర్థి అయితే, అర్ధరు ఎమ్మెల్యేల అండదొరికి తాను ఢిల్లీ విమానమెక్కవచ్చునని కలలుకంటుండిన ... నారసింహారెడ్డిగారి శిబిరంలో ఎవరి ముఖానా కత్తివాటుకు నెత్తురుచుక్క లేదు.

ఒంగోలు ధనాకర్షణ జనాకర్షణగామారి పోవడంతో నెల్లూరులో ఇటు తెలుగుదేశానికీ, అటు కాంగ్రెస్‌కు సైతం నాయకుల కరువేర్పడింది. అద్దరభర్తుడుగా ... పట్టుకునేవాడు, ... రమేష్‌రెడ్డిమాత్రం విధిలేని పరిస్థితుల్లో నెల్లూరులో నిల్చిపోవలసివచ్చింది.

కాంగ్రెస్ అభ్యర్థిని కుమారి ... పద్మశ్రీ ... ముఖ్యమంత్రి స్వయంగా మోయవలసివుంటుంది. తన కున్న ... సాహసానికి ... నెల్లూరు నాయకులు ఒంగోలుకు పారిపోకుండా నిలవగల్గితే తప్ప- పద్మశ్రీ గెలుపు సుసాధ్యంకాదు.

నెల్లూరు ఒంగోలులకు బిజెపి అభ్యర్థులున్నారు. ... ఓట్లున్నా ... ఎన్నికలలో ... గెలుపుకోసం ... ఎన్నుకుంటున్నది. ఇది దురాశే అయినా కాంగ్రెస్ అభ్యర్థులు ... దగ్గర పెట్టుకోకుండే ప్రమాదమనే ... కూడా భావించాలి.

. . .

తిరుపతిలో డాక్టర్ చింతామోహన్ మాత్రం ... లేకుండా టికెట్ తెచ్చుకున్నారు. ఢిల్లీ ... లో ... పెంచుకు ... కాంగ్రెస్ రాజకీయ ... ఆయనా ... అభ్యర్థులు. వెంకటగిరి, సూళ్ళూరుపేటలలో ... చింతామోహన్ ... ఎన్నికలపుడే ... పై ... పడిపోతుంది.

★

> **అదురుదెబ్బ**
> (మొదటిపేజీ తరువాయి)

కావలి వార్తలు
(... పేజీ తరువాయి)

తేదీ వరకు అవసరమైన ... రోగులకు మందులు, ... ఏర్పాట్లు జరిగాయి. ... కార్యాన్ని నిర్వహించిన ... అభినందనీయులు ★

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రూ. 75-00
అరు నెలలకు	రూ. 40-00
విడిప్రతి	రూ. 1-50

అగ్రికల్చరల్ జాయింట్ డైరెక్టర్ ఆఫీస్, నెల్లూరు-3

ఉద్యోగ ప్రకటన

నెల్లూరుజిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులవారి ఆజమాయిషీలో జిల్లాలోని వాటర్ షెడ్ ప్రాంత అభివృద్ధి కార్యక్రమంలో అప్రెంటిస్‌గా పని చేయుటకై ఆసక్తి. అర్హతగల అభ్యర్థులు 30-4-91 తేది సాయంత్రము 3 గంటలకు నెల్లూరు వ్యవసాయ సంయుక్త సంచాలకులవారి కార్యాలయంలో స్వంతఖర్చులపై ఇంటర్వ్యూకు హాజరు కావలసినదిగా కోరబడుచున్నారు.

- ఇతర వివరములు -

1) ఖాళీలు ...ఒకటి
2) విద్యార్హత —యం యస్ సి (వ్యవసాయం)
3) జీతము...రూ 2500/- స్టయిపండు
4) పదవీకాలము...ఒక సంవత్సరము (ముమ్మందు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నియామకాలకు ప్రాధాన్యం యివ్వబడును
5) వయస్సు...1-1-91 తేది నాటికి 30 సంవత్సరములు మించరాదు
6) దరఖాస్తు విధానం వగైరా:- అభ్యర్థులు తెల్లకాగితముపై పూర్తి వివరములతో దరఖాస్తులు ఇంటర్వ్యూ రోజులోపు సమర్పించవలెను ఒరిజినల్ సర్టిఫికేట్లు యింటర్వ్యూలో చూపాలి ఎంపిక చేయబడిన అభ్యర్థి ఒక సంవత్సరం కాలానికి బాండు వ్రాసి యివ్వవలెను

-ఎ. రాజేంద్రప్రసాద్
వ్యవసాయ సంయుక్త సంచాలకులు-నెల్లూరు

DEPARTMENT OF TELECOMMUNICATIONS

G. O I. M. O. C.

Office of the Telecommunications District Engineer, Nellore

Memo No W-18/Tenders/91-92/1. Dated 23-4-1991

TENDER NOTICE

Sealed tenders (separately for each item) are invited on behalf of the President of India for supply of following items during the year 1991-92.

Item	Specification	Approx Quantity	E M. D. required Rs
1) G I- Pipe	6meter length (2" dia) with threading,	100 Nos.	500/-
2) Cuddapah Slabs	30 cm x 22.5 cm x 3 cm	1 Lakh	3,000/-
3) RCC Pipes	a) 150 mm dia (6") 25 mm thickness -2m length along with collars.	200 Nos	
	b) 225 mm dia (9") x 25mm thickness -2m length along with collars.	100 Nos.	500/-
	c) 300mm. dia (12") x 30mm. thickness -2m length along with collors.	50 Nos	

Prescribed tender documents can be had from the Deputy Telecom District Engineer, C/o TDE, Nellore between 10 hours to 12 hours on working days on production of money receipt issued by the A O. (Cash), C/o T D E, Nellore for having received payment of Rs 50/- for each item tender (Rupees fifty only) non-refundable towards cost of tender documents.

The last date for receipt of tenders is 15 hours of 13-5-1991 and tenders will be opened at 15 30 hours on the same day A separate tender is to be floated for each item and it should be superscribed on the tender cover.

M. S. NAIDU
Telecom District Engineer, Nellore-524050

పినాకినీతీరం

(2 వ పేజీ తరువాయి)

కరపత్రాలు-వాల్‌పోస్టర్లు కావాలి; మిరియప్పగార్డ్లీ బ్యానర్లు, తోరణాలు, జ్యాపర్లు కావాలి; ఆకాశం ఎత్తు కటౌట్లు ఎన్ని కావలసివస్తాయో చెప్పలేము. ఇవికాక మను షులకావాలి, వాళ్ళ తిండికివ్వటకు హోటళ్లు కావాలి; పూలదుకాణాలు కావాలి... అసలు ప్రాణప్రదమైన విషయమే మరిచాను— ప్యాకెట్లు కావాలి... ఒక్కటేమిటి అన్నీ కావాలి. కార్డీ గొప్పోళ్లకాదు, ఫుహించలేనంత ఖరీదుల్లో కావాలి!

ప్రధాని చంద్రశేఖర్‌గాని, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీగాని ఎన్నికలు రాబోతున్నాయి అని పారిశ్రామికులవం చెవిలోనైనా ఫూదారో లేదో తెలియదుగాని, ఫూరివుంటేమాత్రం ఈ ఎలక్షన్ ప్రచార వస్తువుల ఒక్కొక్కదానికి సంబంధించి ఒక్కొక భారీపరిశ్రమే అవసరమవుతుంది. కటౌట్లవంటివి గీర్తోకేస్తే అవసరానికి -ట్లా సరఫరా చేయగలుగుతారు, ఇప్పుడైనా మించిపోయిందిలేదు— బొల్సాహిక పారిశ్రామికులు రాత్రికి రాత్రి చెపరకి చేసినపీద ఈ పరిశ్రమను నెంకొల్పుకోగలిగితే లాభదాయకంగా వుంటుంది. ఎలక్షన్ సమయంకాబట్టే ఇటువంటి పరిశ్రమలకు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వవచ్చు, దుకాం మంజూరు బ్యాంకులూ ముందుకురావచ్చు. నష్టమేమీ లేదు; ప్రయత్నించండి!

అభ్యర్థుల సామాన్యులుకాదని, ఖర్చు సామాన్యంకాదని ముందే అనుకున్నాం. ఓట్లకుండే విలువ నోట్లకు లేదుకదా! ధనార్యులైన అభ్యర్థులు ఈ ఎండల్లో కార్లో పర్యటించడంఅయ్యేపనికాదు; వాళ్ళుహాన మవుతుంది; ఆరోగ్యంచెడిపోతుంది. అందువల్ల కొనగలిగినవారు రెండుమూడు హెలికాప్టర్లు సొంతంగా కొనుక్కోవచ్చా, కొనలేనివారు బాడుగకైనా తీసుకోవడమో చేయగలిగితే మంచిది. డబ్బుకంటే ఆరోగ్యము, కాలము విలువైనవికదా! ఆ హెలికాప్టర్లు కూడా సాంప్రదాయమైనవి పనికిరావు; ఏ వూళ్ళో అంటే ఆ వూళ్ళో, ఎక్కడంటే అక్కడ దిగగలిగివుండాలి. హెలిప్యాడ్ల నిర్మాణానికి టైం లేదుకదా!

హెలికాప్టర్‌లో అయితే అభ్యర్థి పదునాలుగు నియోజకవర్గాల్లో ప్రతి గ్రామాన్ని సందర్శించవచ్చు; ముందుగా ఏవూరికావూళ్ళో షామియానా టీ.వి.లు వేదికలవీ ఏర్పాటు చేయగలిగితే, ప్రతి ఇల్లు తిరగకుండా, ప్రతి ఒక్కరికి నమస్కరించకుండా, ప్రతి ఒక్కరినీ ఓటు అడగకుండా ఒకేచోట నుండే రెప్పపాటులో అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకొని పక్క వూరికి ఎగిరిపోవచ్చు. ఈ విధంగా పోలింగు లోపల ప్రతి గ్రామాన్ని రెండుమూడుసార్లయినా చుట్టిరావచ్చు; ఓటర్లను ముగ్ధుల్ని చేయవచ్చు హెలికాప్టర్లు అని ఎందుకంటున్నానంటే, కార్లయితే వున్నవి చాలవు. వుల్పత్తికి వ్యవధిలేదు. పైగా పెట్రోలు కొరవు! ప్రస్తుత సమయంలో ఎలక్షన్ ప్రచారానికి హెలికాప్టర్లే సులభమైన సుకరమైన మార్గం!

హెలికాప్టర్లయితే వరో పెద్ద సౌకర్యం కూడా వుంది. డబ్బు పంపకం ఎన్నికల్లో అనివార్యం; పూర్వం రహస్యంగా వుండేది, ఇప్పుడు అది బహిరంగరహస్యం అయిపోయింది. డబ్బు పంపకం అభ్యర్థి స్వయంగా ఇవ్వలేడు; ఇతరుల ద్వారా ఇవ్వాలి. ఆ ఇచ్చేవారి పూర్తి ఓటరు దాకా పోరుచవనే నమ్మకంలేదు దాన్ని మధ్యలో దిగాకరే లోంచేసుకోవచ్చు. సాధారణంగా అట్లనే జరుగుతుంది. హెలికాప్టరైతే ఏ పేచీలేదు. నోట్లను కరపత్రాలతో కలిపి గ్రామాల్లో కిందకు వెదజల్లితే దొరికినవారు దొరికినన్ని తీసుకుంటారు, అభ్యర్థికి తన కళ్ళముందు పంపకం జరిగిందనే సంతృప్తి కలుగుతుంది, నిష్పాక్షికంగా పంచాడనే పేరువస్తుంది! తప్పు కాదు. ప్యాకెట్లు మాత్రం హెలికాప్టర్ నుండి కిందికి విసరడం ఎంత సులభం! అదేకాదు క్రిందకు వినబడే మైకులుబిగించి హెలికాప్టర్ నుండే వుపన్యసించవచ్చు; నిజ్ఞాపులు చేయవచ్చు.

హెలికాప్టర్‌లో ఎన్నికల ప్రచారం అంటే ఇటువంటి అనుకూలాలెన్నో చెప్పలేము. అభ్యర్థుల్లో పెక్కుమందికి ఇది పెద్దపనికాదు. కాని ఎలక్షన్ కమిషన్ తీ పెద్దతెవిత. ఇవన్నీ నిషేధం; కాంపటీసి ఎవరైనా పిటిషన్ పెడితే కష్టపడి సంపాదించుకున్న గెలుపు గంగపాలవుతుంది!

ఈ సారి పోటీలోవున్న అభ్యర్థులు, జరుగనున్న హోరాహోరీ పోరాటం తలచుకున్నపుడు ఇటువంటి పిచ్చిపిచ్చి వూహలు తలలోకివస్తున్నాయి. ఇటువంటి ఆలోచనలు అసాధ్యం గాని ఆలోచనలవల్ల ఏం ప్రయోజనం— నాకు చెయ్యి నొప్పి, మీకు కాలంవృధా! వస్తా!

హైదరాబాదు వార్తలు

(3 వ పేజీ తరువాయి)

కె. ఇ. కృష్ణమూర్తి తెలుగుదేశం నాయకుడు శ్రీ చంద్రబాబు నాయుడికి పూర్వాశ్రమంలో అత్యంత సన్నిహితుడు కావడంతో ఎప్పటికప్పుడు 'దేశం' వర్గాలను సంప్రదించి కోట్ల ఓటమికి వ్యూహాలను రూపొందిస్తున్నట్లు అభిజ్ఞవర్గాల కథనం. అలాగే నంద్యాల టిక్కెట్టు ఆశించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ గంగుల ప్రతాప్‌రెడ్డి తనకు టిక్కెట్టు దక్కకపోవడంతో కారాలు మిరియాలు నూరుతున్నారు. నంద్యాల కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బొజ్జా వెంకటరెడ్డి ఎలాగెలుస్తాడో చూద్దాం, అని ఆయన బహిరంగంగానే బెదిరిస్తున్నారు తెలుగుదేశం వర్గాలు ప్రతాపరెడ్డి సన్నిహితులతో మంతనాలు జేస్తున్నట్లు వినికిడి అలాగే నర్సాపూర్‌స్థానానికి ముఖ్యమంత్రి సినీనటుడు కృష్ణంరాజును ప్రతిపాదిస్తుండగా, మాజీ పోలీసుఅధికారి శ్రీ రంగయ్యనాయుడ్ని పి సి సి అధ్యక్షుడు భుజాన కెత్తుకొని తిరుగుతున్నారు. వీరిద్దరూ కాకుండా శ్రీ దాసరి నారాయణరావుకు టిక్కెట్టు ఇవ్వాలని ఎమ్మెల్యే హరిరామ జోగయ్య పట్టుపడుతున్నారు. దాసరికి కాకుండా వేరెవరికి టిక్కెట్టిచ్చినా తాను పనిచేసే ప్రసక్తేలేదని ఆయన చెబుతున్నారు. కాపువర్గాల్లో బలంవున్న జోగయ్య ఎన్నికలలో అస్త్రసన్యాసం చేయబగలిగితే తాము గట్టెక్కవచ్చునని తెలుగుదేశం అధిష్ఠానవర్గం భావిస్తోంది. దానికోసం అప్పుడే ప్రయత్నాలు కూడా మొదలయ్యాయి.

విశ్వామిత్రుడితో 'దేశం' దిగాలు;

బ్రహ్మర్షి విశ్వామిత్ర ఘోరంగా ఫ్లాప్‌కావడంతో తెలుగుదేశం వర్గాల్లో నిరాశా నిస్పృహలు చోటుచేసుకున్నాయి. 18వ తేదీన నగరంలో రామకృష్ణ థియేటర్లలో వేసిన ప్రీమియర్ షోలకు దాదాపు రెండు వేల మంది హాజరయ్యారు. సినిమా ప్రారంభానికిముందున్న హుషారు సినిమా పూర్తి అయ్యాక లేదట కారణం సినిమా దారుణంగా వుండట నాటకాల కంపెనీవాళ్ళువేసే నాటకం కంటే దరిద్రంగా వుందని, జనం ఈ సినిమాచూస్తే ఓట్లు రాకుండా చాలా వేస్తారని 'దేశం' నాయకులు గుండెలు బాదుకుంటున్నారు. సినిమా ప్రీమియర్‌షో తర్వాత ఉపేంద్ర ఇచ్చిన విందులోకూడా విషాదచ్ఛాయలే కనిపించాయి. ఇలా వుండగా విశ్వామిత్ర ఫ్లాప్ అయినందుకు రామారావు ప్రత్యర్థి సినీ హీరో కృష్ణ పద్మాలయ స్టూడియోలో స్వీట్లు పంచిపెట్టాడట ★

కోవూరు గ్రామపంచాయితీ

ఆర్ ఓ సి. నం. 41/91-ఎ8 24.4.91 తేది

టెండరు ప్రకటన

నెల్లూరుజిల్లా, కోవూరు మండలం, కోవూరు గ్రామపంచాయితీకి ఈ క్రింది వస్తువులు సరఫరాచేయుటకు 9-6-91 తేది లే పరారము మధ్యాహ్నము 2 గం॥ వరకు కార్యనిర్వహణాధికారిగారి గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని గ్రామపంచాయతీ కార్యాలయములో సీలువేసిన టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నము 2-30 గంటలకు హాజరైన టెండదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు ఫారముతో క్రింద తెలిపిన విధముగా టెండరు ధరావత్తు చెల్లించి రశీదు జతచేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు. మిగతా వివరములు పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలలో విచారించి తెలుసుకొనవచ్చును.

వ. నెం	సరఫరా వివరము	ధరావత్తు రూ.
1)	1990-91 సం॥కు ప్రజారోగ్య సిబ్బందికి యూనిఫారములకు కావలసిన కాకిగుడ్డ సరఫరాచేయుటకు (బిన్ని కంపెనీది మాత్రమే)	100/-
2)	1990-91 సం॥కు ప్రజారోగ్య సిబ్బందికి పాదరక్షలు సరఫరాచేయుట జత 1కి రేటు	50/-
3)	1990-91 సం॥కు ప్రజారోగ్యసిబ్బందికి యూనిఫారములు కుట్టుటకుగాను కుట్టు కూలిరేటు ఒక్కొక్కదానికి	20/-
4)	1991-92 సం॥కు దఫాలవారీగా బ్లీచింగు (మెట్టూరు లేక డి సి యం.) ఫినాయిలు (రెడ్ క్రాస్) సరఫరాచేయుట	200/-
5)	1991-92 సం॥కు దఫాలవారీగా సున్నము సరఫరా చేయుట - పుట్టి 1కి రేటు	80/-
6)	1991-92 సం॥కు ప్రతినెల ప్రజారోగ్యసిబ్బందికిసబ్బులు, కొబ్బరినూనె సరఫరాచేయుట (501 బారుసోపు, కొబ్బరినూనె 'సాండిల్' లేక 'డా' కంపెనీ)	60/-
7)	1991-92 సం॥కు ప్రజారోగ్య సిబ్బందికి యూనిఫారములకు కావలసిన కాకిగుడ్డ సరఫరాచేయుట (బిన్ని కంపెనీ మాత్రమే)	100/-
8)	1991-92 సం॥కు ప్రజారోగ్య సిబ్బందికి యూనిఫారములుకుట్టుటకుగాను కుట్టుకూలిరేటు ఒక్కొక్కదానికి	20/-
9)	1991-92 సం॥కు ప్రజారోగ్య సిబ్బందికి పాదరక్షలు సరఫరాచేయుట జత 1కి రేటు	50/-
10)	1991-92 సం॥కు ప్రజారోగ్య వస్తువులు సరఫరాచేయుట	100/-
11)	1991-92 సం॥కు 4'' బోరువెల్సు, రిగ్‌హెడ్ బోరు వెల్సుకు విడిభాగములు సరఫరాచేయుట కుమార్ కంపెనీ	200/-
12)	1991-92 సం॥కు రక్షిత నీటి సరఫరా స్కీముకుపి.వి.సి పైపులు - ఫినోలెక్స్ లేక ఐ ఎస్ ఐ మార్కుగలవి. జి ఐ పైపులు జనతా లేక కళింగ- ఐ ఎస్ ఐ మార్కుగలవి లేక మరియు ఇతర విడిభాగములు సరఫరా చేయుట	200/-
13)	1991-92 సం॥కు స్టేషనరీ సామానులు సరఫరాచేయుట	100/-
14)	రక్షితనీటి సరఫరాస్కీము మోటార్లు రీవైండింగు చేయుటకు హార్సుపవరు వారీగా రేటు (మొత్తము ఖర్చునహా)	60/-
15)	మంచినీటి సరఫరా బోర్లు ఫెయిలు అయినవాటిని పెరికి రీబోరుచేయుటకు 1 అడుకి 1కి రేటు	25/-
16)	30 H.P. Becon కంపెనీ 4×8 మోనోబ్లాకు పంపుకు కావలసిన విడిభాగములు: 1) యింపెల్లరు 2) బాల్‌బేరింగు 6312 మరియు 6306 S K F. 3) కూలింగు పైపు 4) కూలింగునిప్పలు సరఫరాచేయుట	100/-
17)	10 HP ఏంద్రికల మోటారు కావలసిన విడిభాగములు బాల్ బేరింగు SKF 6308 6306 మరియు యింపెల్లరు సప్లయిచేయుట	60/-

-జి. వెంకట్రావు
కార్యనిర్వాహణాధికారి

శివారెడ్డి పద్యాలు

స్వర్గధామం

ఎన్నికలముగార్చి యేసెంది పెట్టేరి
పోతకులకు పిడు ప్రతి దినము,
[illegible]
పై పంక్తి, వేరేవర్క స్వర్గమే.

చంద్రశేఖరన్న

లోకపదకు చంద్రశేఖరన్నా పోరా!
[illegible]
అప్రతిష్ట యింతకంటె వేరేమంది
[illegible]

ఫ్రంటు

ఫ్రంటు ఎన్నికల్లో పడిపోద్ది
గెలిచి ఎసె, [illegible]
[illegible]

ఎర్రజెండ

[illegible]
ఎర్రజెండ, [illegible]
[illegible]

జనత

జనత మద్యలోనె జనగారి పోతుంది
[illegible]
మాట జా పడదుడుకు వస్పేందు పిలాక్టే
అదం! కవిడి స్వర్గం [illegible]

ఎన్నికలముగార్చి యంత్రే క్రాయదుర్చు
అవసరమయ్యె రెష్ట అవసరమ్మ.
సంగ్రహంగ కొట్టి [illegible]
[illegible]

అక్కినేని

పెడగాంచినావు, పెద్ద సత్కారమ్ము
బడసినావు చిన్న బయట, యింట
అక్కినేని! నీదు అంతసుకిడి దాం
[illegible], తృప్తి అందవలె!

[illegible] అగ్రగామి నీవు
[illegible]
[illegible]

కవి కొండవీటి సంతాపనిధి

[illegible]

సఖుగుడు

(4 వ పేజీ తరువాయి)

నియమాలు [illegible] స్వామి [illegible]. పవిత్రత లేకుండే స్వామి అగ్రహోపాన్ని [illegible] పెద్ద [illegible] కొంత [illegible] లోయలోకి [illegible] ''పవిత్రత''ను నిలబెడుతున్నారు.

ఏ పాపం ఎరుగని అయ్యప్పస్వామిని బూచిగా చూపి, కనుమరుగైపోయిన అంధ విశ్వాసాలను, మూఢాచారాలను [illegible] బయటకు తీస్తున్నారు. అరేళ్ల పిల్లలను [illegible] భక్తి మార్గంలోకి నెడుతున్నారు.

అయితే అదే అయ్యప్పస్వామి సన్నిధిలో, అదే శబరికొండపైన ఈ పవిత్రత, ఈ నిష్ఠ, ఈ నియమం, భగవంతుడిపట్ల భయం, నామటుకు నాకు జాగడా పెట్టి వెతికినా కన్పించలేదు. నా దృష్టిలో చూస్తే అపరమపవిత్ర ప్రదేశంలో అత్యంత [illegible] వస్తువులు పవిత్రత, పరిశుభ్రతే! ఇక్కడి గురుస్వాములు, భక్తులు చెప్పే నియమాలు అక్కడెవరూ పాటించడంలేదు. దేవస్థానం బోర్డు [illegible] అంగళ్ళలోనే సిగరెట్ల అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. కావాలంటే బ్రాందీ, విస్కీలూ కొండపై దొరకని వస్తువులుకావు. దైవదర్శనానికి [illegible] [illegible]

[illegible]

మహిమలు [illegible] కట్టిలా [illegible] పెరిగిపోతూంది.

[illegible] వెంకటేశ్వరస్వామి దేవస్థానం వంటి 'పసిడి అక్షయపాత్ర'ను కామా [illegible] ప్రకారం అయ్యప్ప మహిమల ప్రచారాన్ని నిర్వహించ [illegible] అన్న సందేహమూ నామటుకు నాకు కల్గుతున్నది.

దేవాలయ నిర్వహణసంగతి ప్రక్కన బెడితే, 'శబరిమలై' ప్రకృతిరామణీయకతతో పరిఢవిల్లే సుందరప్రదేశం. 90 కిలోమీటర్ల ఘాట్‌రోడ్డు పొడవునా ప్రకృతిమాత తన నిజసౌందర్యంతో, మాలిన్యంలేని రూపలావణ్యంతో, అపంకిలమైన అందచందాలతో, యాంత్రిక ప్రపంచపు పోకడలు తెలియని అమాయకత్వంతో చూపరులను మంత్రముగ్ధులను చేస్తున్నది. పాతాళాన్ని తలపింపజేసే లోయలు, అంబరాన్ని చుంబించే గిరిశిఖరాలు, ఆకాశాన్ని అలవోకగా తాకుతున్నాయా అనిపించే అడవివృక్షాలు, అక్కడక్కడా స్ఫటికపు తెల్లదనంతో మరగలు [illegible] జలపాతాలు, ఎక్కడో కొండకోనలమధ్య స్వేచ్ఛగా [illegible]

[illegible] ప్రదేశమౌతు [illegible]. ★

పంచాంగం

డొల్లు కర్తరి

మేనెం 4 తేది నుండి డొల్లుకర్తరి ప్రారంభం. గృహనిర్మాణ కార్యములు చేయరాదు.

ఏప్రెల్ తిథులు

అధిక వైశాఖ శుద్ధ

27 శని చతుర్దశి రా 1.05 గం. వ.
28 ఆది పూర్ణిమ రా 1.30 ,,
29 సోమ పాడ్యమి రా 2.25 ,,
30 మంగళ విదియ రా 3.50 ,,

మేనెల తిథులు

1 బుధ తదియ రా 5.30 గం. వ.
2 గురు చతుర్థి పూర్తిగ
3 శుక్ర చతుర్థి ఉ 7-40 ,,

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

తల్లికికూడా చెప్పకుండా పెళ్ళి చేసుకున్నదట అశ్వని!

ఒక సినీయాస్థాటియో అతి నేతను వివాహం చేసుకుందన్న వార్త తెలిశాక నటి అశ్వనికి శుభాకాంక్షలు అందజేయడానికి మద్రాసు మంగళవాక్కంలోని ఆమె ఇంటికి కొందరువెళ్తే, వాళ్ళకు ఎదురైనది కన్నీళ్ళతో ఆమె తల్లి. "అది ఫలానావాడిని పెళ్ళి చేసుకుంటానని ముందుగా నాతో చెప్తే, వద్దంటానా? పేపర్ చూశాకే నాకీ విషయం తెలిసింది. షాపింగ్‌కు వెళ్లొస్తానమ్మా అని చెప్పి వెళ్ళింది; అదేపోత; మళ్ళీ తిరిగిరాలేదు. ఏమైందోనని గాభరాపడి, పోలీస్ కంప్లయింట్ ఇవ్వాలనుకున్నాకూడా. మర్నాటి ఉదయం దినపత్రికలు చూశాక నాగుండె కుదుటపడింది. ఎక్కడో ఒకచోట అమ్మాయి క్షేమంగా వుంది. అంతేచాలు. అయినా, చెప్పా చేయకుండా ఇంట్లోంచి పారిపోయి గుట్టుగా పెళ్ళి చేసుకోవలసిన కర్మ అమ్మాయికేం పట్టింది? దాని పెళ్ళి ఎంత వైభవంగా జరగాలి!" అని విలపించిందా తల్లి.

ఆ పెళ్ళికి ఎవరికీ ఆహ్వానాలు లేవు. పత్రికా కార్యాలయాలకు మాత్రం ఎవరో ఒకర్నాయి వివాహ సందర్భంలో తీయించుకున్న ఫోటోలను, వివరాలను ఇచ్చేసి వెళ్ళిపోయాడు అంతే. ఇంతకీ అమ్మాయి పెళ్ళి విషయం పత్రికలు చూస్తేగాని తెలీని పరిస్థితి ఏర్పడింది పాపం తల్లికి

బి. జె. పి. లో తెలుగునటులు

ఏప్రెల్ 17 న హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు మురళీమనోహర్ జోషి సమక్షంలో నటులు గిరిబాబు శివకృష్ణ ఆ పార్టీలో చేరారు. ఇందువల్ల ఆ పార్టీకిగాని, వ్యక్తులకుగాని ఒరిగేదేమీ లేదని కొందరు చిత్రప్రముఖుల వ్యాఖ్య.

తమిళ "విశ్వామిత్ర" కు కరుణానిధి మాటలు లేవు

"విశ్వామిత్ర" తమిళ వెర్షన్‌కు, మాజీ తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి మాటలు వ్రాస్తారని తమిళ నిర్మాత ఏక్‌నాథ్ తెలిపారు. సంభాషణలను కూర్చమని కరుణానిధికి ఎన్. టి. ఆర్ ఫోన్ చేశారటకూడా. చివరినిమిషాన ఏమైందో కరుణానిధి మాటలురాయలేదు. ఆ చిత్రం ఏప్రెల్ 19 న విడుదలవలేదుకూడా. 26 న విడుదలకావచ్చుననుకుంటున్నారు.

భాగ్యశ్రీని తొలగించిన కృష్ణ

"నవవసంతం" చిత్రాన్ని పద్మాలయా వారు హిందీలోనిర్మిస్తూ, భాగ్యశ్రీని నాయికగా బుక్‌చేశారు. ఆమె తనభర్తకు కూడా ఒక వేషం ఇవ్వాలంది. సరేనని ఓ వేషమిస్తే, "అది మరీ చిన్నపాత్ర. కాస్త పెద్దపాత్రగా మలచండి," అందట దానితో కృష్ణకు విసుగెత్తిపోయి, భాగ్యశ్రీని తొలగించి, ఆమె స్థానంలో జూహీ చావ్లాను బుక్‌చేశారు.

మేనెలలో "తొలిపొద్దు"

పి. చంద్రశేఖర్‌రెడ్డి దర్శకత్వం వహించిన "తొలిపొద్దు" చిత్రం 'మే'నెలాఖరుగా విడుదలవుతుంది. మాదాల రంగారావు, రమాప్రభ, రేణు, సుమిత్ర, వినోద్‌బాల, వేలు, ప్రసాద్‌రెడ్డి, మధు, మాకినేని రమణయ్య, డాక్టర్ సురేంద్ర, వినోద్‌బాబు, రామకోటయ్య, మల్లారెడ్డి, వి. టి. శర్మ నటించారు.

మద్రాసు సినిమా వార్తలు

ఎన్. టి.ఆర్. ద్వంద్వవైఖరి

"విశ్వామిత్ర" ప్రీమియర్‌షో అనంతరం ఎన్. టి. ఆర్ విలేకరులను ఉద్దేశించి, "విశ్వామిత్రుడు దళితులకు పూర్తి సౌఖ్యాలు రుచిచూపించాడు దేవతలకంటే మానవులు ఏమాత్రం తీసిపోరని నిరూపించాడు అగ్రవర్ణాల స్వార్థాన్ని ఆనాడే వేలెత్తిచూపించాడు భారతీయసంస్కృతి, విజ్ఞాన విధానాన్ని ప్రజలకు తెలియజేయాలన్నదే నా తపన, అన్నారు ఒక విలేకరి ప్రశ్నకు జవాబుగా "ప్రజలకు ఏమీ తెలియదు మేమే ప్రజలకు పాఠాలు నేర్పుతాం అని పిలుసుకుంటే అది పొరపాటు." అన్నాడు. అలాంటప్పుడు ప్రజలకు విశ్వామిత్రుని గురించి తెలియజేయడానికి ఎన్. టి. ఆర్. తపన ఎందుకో. ఇంతకీ ఈ చిత్రం భారతీయ సంస్కృతి విజ్ఞానాన్ని చాటిచెప్పడానికి నిర్మించబడిందా. లేక, మహిళా శిశు సంక్షేమ కేంద్రాలను ఏర్పాటుచేయడానికి నిర్మించబడిందా? ఈ విషయం ఆ చిత్రాన్ని ఎంతో సహనంతో చూసిన విలేకరులకు బోధపడక తికమకలు పడ్డారు.

"పీపుల్స్ ఎన్‌కౌంటర్" చిత్రానికి ప్రతిఘటన

నాలుగువారాలకుపైగా వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలలో ప్రదర్శింపబడుతున్న రామోజీరావు చిత్రం 'పీపుల్స్ ఎన్‌కౌంటర్'ని నిషేధించినట్లు, ఇక ప్రదర్శింపబడకూడదనీ నక్సలైట్లు హెచ్చరిక చేయడమేకాకుండా వరంగల్ జెమినీ థియేటర్‌కు కొంతమంది దాడి కల్పవచ్చి బలవంతంగా ఫిలిం డబ్బాలను తిప్పిపంపేలా చూడడం చిత్రపరిశ్రమలో పలువురిని దిగ్భ్రాంతి పరిచింది. మంచిర్యాలలో ఈ చిత్ర ప్రదర్శనను మధ్యలో ఆపుచేయించి, ఫిలిం బాక్సులను రాడికల్స్ తగలబెట్టారటకూడా.

స్వయంకృతాపరాధం

ప్రభుత్వం ఒకవంక నిర్మాతలకు వరాలిస్తే మరోవంక నిర్మాణవ్యయం అన్ని వట్టాల్లోనూ విపరీతంగా పెరిగిపోయింది. ల్యాబ్‌నుంచి నిర్మాతలకు ఇదివరకున్న ఋణ సదుపాయం ఇప్పుడులేదు ఇలా వ్యయప్రయాసలతోపాటు అదనపు భారాన్ని మోయవలసిన పరిస్థితి ఏర్పడింది నిర్మాతలకు. సినిమా టికెట్ల రేట్లు పెంచడంమూలంగా థియేటర్లకు వెళ్ళడానికి సగటు ప్రేక్షకుడు తటపటాయించే సమయం ఏర్పడింది పైగా, కొన్ని థియేటర్లలో కూల్‌డ్రింకును టికెట్టుతోపాటు అమ్ముతున్నారట. సినిమా మళ్ళీచూసే రిపీట్ ఆడియన్స్ తగ్గిపోతుంటే అటుంచితే అసలు సినిమాచూసే ప్రేక్షకుల సంఖ్య అంతకంతకు తగ్గిపోతుందేమోననే భయం కొందర్ని ఆవహించక పోలేదు.

రాజశేఖర్ జీవితల వివాహం జూలైలో

ఎన్నాళ్ళతోనో జీవిత భాగస్వామిని అయినా జూలై 14 న రాముడు శాస్త్రోక్తంగా దంపతులుకాబోతున్నట్లు డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. 'మగాడు' చిత్రానికి స్క్రీన్ ప్లే రాసిన జీవిత, డాక్టర్ రాజశేఖర్ హీరోగా నటించే జనకీశ్ క్రియేషన్స్ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే సమకూర్చారు. బి. విఠలాచార్య దర్శకత్వం వహించే 'జై భజరంగబలి' చిత్రంలో శ్రీరాముడుగా రాజశేఖర్, సీతగా జీవిత కనిపించనున్నారు. ఈ చిత్రంకోసం రాజశేఖర్ తనమీసాన్ని త్యాగంచేయతప్పదు. ఇటుపైన చరిత్రాత్మక పాత్రలుకూడా ధరిస్తానని రాజశేఖర్ అన్నారు.

దాసరికి ఉపేంద్ర ఫోన్

దాసరి 'విశ్వామిత్ర' టెలి సీరియల్ ప్రసారమవుతున్నప్పుడు ఒక రోజు

—కొరవ 11 వ పేజీలో

దేశ సరాసరికే కాదు, రాష్ట్ర సరాసరికంటే కూడా తక్కువ-

జిల్లా అక్షరాస్యత 41 శాతం

గతవారం మండలాల వారీగా జిల్లా జనాభా అందులో పురుషుల స్త్రీల వివరం ఇచ్చాము. ఈవారం మండలాలవారీగా ఆ మండలంలో మొత్తం అక్షరాస్యులు, వారి శాతం; మండలం అక్షరాస్యులలో పురుషులు, స్త్రీలు, వారి శాతం ఇస్తున్నాము. అదేవిధంగా మూడు మునిసిపాలిటీలు, మేజరు పంచాయతీలకు సంబంధించిన వివరాలుకూడా ఇస్తున్నాము.

జిల్లా సరాసరి అక్షరాస్యత శాతం 41.2. జిల్లా జనాభాలో పురుషుల అక్షరాస్యత శాతం 25.3 కాగా స్త్రీల సరాసరి శాతం 15.9. జిల్లా సరాసరి శాతంకంటే ఎక్కువ శాతంవుంటే మండలాలు బుచ్చి, కొడవలూరు, కోవూరు అల్లూరు మూడు మునిసిపాలిటీలు, ఆరు మేజరు పంచాయతీలు.

మండలాలలో అతిఎక్కువఅక్షరాస్యత కలిగింది బుచ్చిమండలం (45.6 శాతం); అతితక్కువ అక్షరాస్యతగల మండలం దక్కిలి (26.4 శాతం). పురుషులలో అతి ఎక్కువ అక్షరాస్యతగల మండలం ఉదయగిరి (28 శాతం). అతితక్కువగల మండలం వాకాడు (17.6 శాతం); స్త్రీలలో అతి ఎక్కువ కొడవలూరు మండలం (18.4 శాతం). అతితక్కువ దక్కిలి (7.6 శాతం).

మునిసిపాలిటీలలో ఎక్కువ కావలి (60.9 శాతం); మేజర్ పంచాయతీల్లో అతిఎక్కువ కోవూరుపల్లి (71.2 శాతం); అతితక్కువ కోవూరు (52 శాతం).

దేశం అక్షరాస్యత (52.11 శాతం) కంటే మన రాష్ట్ర సరాసరి అక్షరాస్యత (45.11 శాతం) తక్కువైతే రాష్ట్రం కంటే మనజిల్లా అక్షరాస్యత (41.2 శాతం) తక్కువ అనేది ఇక్కడగమనార్హం. పురుషుల జాతీయఅక్షరాస్యత సరాసరి 63.86 శాతంకాగా రాష్ట్ర అక్షరాస్యత 56.24 శాతం మాత్రమే; మనజిల్లా అక్షరాస్యత వాటిలో సగంకూడాలేదు (25.8 శాతం) అదేవిధంగా స్త్రీల జాతీయ సరాసరి అక్షరాస్యత 39.42 శాతంకాగా రాష్ట్ర సరాసరి అక్షరాస్యత 33.71 శాతం; మన జిల్లా స్త్రీల అక్షరాస్యత సరాసరి 15.9 శాతం అందులో సగంకూడాలేదు. అంటే అక్షరాస్యతకు సంబంధించి దేశం కంటే రాష్ట్రం, రాష్ట్రంకంటే మనజిల్లా వెనుకబడి వున్నదన్నమాట.

మండలం	మొత్తం జనాభాలో అక్షరాస్యులు	శాతం	పురుషులు	స్త్రీలు	శాతం పు	శాతం స్త్రీ
సీతారామపురం	8071	37.0	5886	2285	26.6	10.4
వరికుంటపాడు	9460	35.5	6855	2805	25.0	10.5
కొండాపురం	10846	30.0	7686	3160	21.8	8.7
జలదంకి	13815	34.0	8716	4699	23.0	12.0
కావలి	15192	28.7	9941	5251	19.0	9.7
బోగోలు	18919	37.0	8706	6314	23.0	14.0
కలిగిరి	14237	36.6	99 0	4327	26.0	10.6
వింజమూరు	12586	39.5	8647	3888	27.0	13.5
దుత్తలూరు	8464	35.0	6098	2366	25.4	9.6
ఉదయగిరి	12241	39.6	8658	3589	28.0	11.6
మర్రిపాడు	11750	34.3	8557	3393	23.5	11.8
ఆత్మకూరు	12995	42.0	14578	8433	27.0	15.0
ఎ. ఎస్. పేట	11054	36.0	7577	3427	24.8	11.2
దగదర్తి	12322	35.0	7860	4462	23.8	12.7
అల్లూరు	18889	37.5	11231	7658	23.8	15.5
విడవలూరు	15967	37.3	9739	6228	23.8	14.5
కొడవలూరు	19401	45.4	11588	7868	27.0	18.4
బుచ్చిరెడ్డిపాళెం	28508	45.6	17132	11381	27.4	18.2
సంగం	13893	36.3	8609	5284	23.5	13.8
చేజర్ల	10481	33.0	6910	3571	21.8	11.2
అనంతసాగరం	14267	36.4	9453	4814	24.2	12.2
కలువాయి	14924	36.3	9578	5346	23.3	13.0
రాపూరు	14972	35.2	9659	5318	22.7	12.5
పొదలకూరు	22238	39.8	13559	8379	24.8	15.0
నెల్లూరు	26700	35.1	16096	10604	21.1	14.0
కోవూరు	16560	42.5	9841	6719	25.8	17.2
ఇందుకూరుపేట	21078	39.4	12676	8402	23.7	15.7
టి.పి. గూడూరు	16521	35.9	9718	6808	21.1	14.8
ముత్తుకూరు	16280	37.7	9591	6689	22.2	15.5
వెంకటాచలం	17091	35.1	10465	6626	21.5	13.6
మనుబోలు	11982	36.2	7074	4908	21.4	14.8
గూడూరు	15757	34.8	9849	5908	21.4	12.9
సైదాపురం	13740	33.0	8757	4983	21.0	12.0
దక్కిలి	9346	26.4	6658	2688	18.8	7.6
వెంకటగిరి	10317	29.8	7155	3162	20.7	9.1
బాలాయపల్లి	9613	30.9	6282	3331	20.2	10.7
ఓజిలి	11662	35.3	7433	4229	23.5	12.8
చిల్లకూరు	12485	29.9	8091	4394	19.4	10.5
వాకాడు	9136	29.4	5485	3651	17.6	11.8
కోట	16714	37.8	10561	6153	23.9	13.9
చిట్టమూరు	11740	32.4	7231	4509	20.0	12.4
నాయుడుపేట	11626	33.6	7822	4804	21.3	12.5
పెళ్ళకూరు	10240	31.7	6687	3553	20.7	11.0
దొరవారిసత్రం	8722	27.7	5628	3094	17.9	9.8
సూళ్ళూరుపేట	8217	32.0	5254	2963	20.5	11.5
తడ	10677	28.6	7080	3597	19.0	9.6
మేజర్ పంచాయితీలు-						
కోవూరు	14140	52.0	8191	5949	30.1	21.9
కోవూరుపల్లి	7004	71.2	3935	3069	40.0	31.2
నాయుడుపేట	14016	55.8	8123	5893	32.3	23.5
షార్ ప్రాజెక్ట్	5706	65.0	3218	2488	36.7	28.3
సూళ్ళూరుపేట	18442	57.5	10590	7852	33.0	24.5
వెంకటగిరి	15903	57.6	9418	6485	34.1	23.5
మున్సిపాలిటీలు-						
నెల్లూరు	190328	60.0	106815	83513	33.6	26.4
గూడూరు	32581	58.2	18400	14181	33.9	25.3
కావలి	40074	60.9	23221	16853	35.3	26.6
జిల్లా మొత్తం అక్షరాస్యులు	9,85,562	41.2	6 04 865	3 80,697	25.3	15.9

సింహపురి (4 వ పేజి కొరవ)

యోగాలకే పరిమితమైన్యాయి. లక్షలు అక్కడకు పంపిస్తాము. అక్కడ తిరస్కరించింది, అక్కడ దీనివేత అయిన పనిచేసి అర్హత వెలసి వేలను పొందుతున్నవారికి ఎన్ని సంవత్సరాలు సర్వీసు గడిచినా వుద్యోగాలు పర్మినెంట్ చేయబడలేదు; ఇంక్రిమెంట్లు వగైరా లేవీలేదు. ప్రభుత్వం వారిని వికలాంగులుగానే చూస్తున్నది. వారి జీవితాలను సుఖమయంచేసి, వారి హృదయాలను సంతోష సంతృప్తులతో నింపడ లేదు.

రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఎం. డి. గారికి విన్నవించుకుంటే నిధులు రాలేదంటారట. కె. వేణుగోపాల్ అనే రెండుకాళ్ళులేని వికలాంగుడు ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డిని నెల్లూరులో కలుసుకొని విన్నవించుకున్నాడట; వెంకటగిరికిపోయి శ్రీమతి రాజ్యలక్ష్మిగారికికూడా తమ దీనస్థితినిగూర్చి చెప్పుకున్నారట; కాని వారికి ఎటువంటి సహాయమూ జరగలేదు. షేక్ రియాజుద్దీన్ అనేవికలాంగుడు అదేవిధంగా తన ఆవేదన వ్యక్తపరిచాడు. ప్రభుత్వం వీరిమొరవిని వెంటనే వారి కోర్కెలుతీర్చడం అవసరం.

శ్రీ పి. సి. రెడ్డి తాను కన్వీనరుగా తానే ఒక రాష్ట్రసమన్వి నెలకొల్పి వారి సమస్యలనుగూర్చి వారిచేతనే పెద్ద ప్రకటన పంపారు. ప్రభుత్వం ఈ దీనులపట్ల నిరాదరణ చూపడం న్యాయం కాదు. ★

వికలాంగులమొర వినండి!

నారాయణరావు, ఉపాధ్యక్షులు శ్రీ పి రామచంద్రారెడ్డి, శ్రీ వి మస్తానయ్య, కార్యదర్శి శ్రీ కె. మునిప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ డి. నాగేశ్వరరావు, శ్రీ బి. సుబ్బారావు, కోశాధికారిగా శ్రీ షేక్ కరీంసాహెబ్ కార్యవర్గ సభ్యులుగా బి. వెంకట్రావు, ఎ. విల్సన్, పి వెంకటేశ్వర్లు, ఎం వి.ఎస్. ప్రసాదరావు, టి. దశరథరామయ్య, టి. కృష్ణయ్య, డి. ప్రేమజయశ్రీ, ఎం. శైలేష్ కుమార్ ఎన్నికైనారు.

వికలాంగుల మొర వినబడటంలేదా?

కొండాయపాళెం వద్ద వికలాంగుల శిక్షణ ఉత్పత్తికేంద్రం ఒకటి పనిచేస్తూంది. తొమ్మిదిమంది వర్కర్లు ఉన్నారు అందులో అర్హులు వికలాంగులు. వికలాంగులకు వుప

ఇంగ్లీషు దయ్యానికి తెలుగు మాటలు నేర్పారు

ఆత్మబంధం

ఒక ''దయ్యం'' కథ ఆయువుపట్టుగా ''ఆత్మబంధం'' చిత్రం తయారైంది. మామూలు దయ్యాలు, భూతాల్లాగా ఈ దయ్యం భయాన్ని సృష్టించదు. వినోదాన్ని కల్పిస్తుంది. తాను కనపడకుండా తాను కోరిన మనుషులను కాస్సేపు శక్తి పుంజుకుంటూ ఈ దయ్యం ఎన్నో అద్భుతకల్పనలను కల్పించి చిక్కనిహాస్యం అందిస్తుంది. దర్శకుడు సునీల్‌వర్మ ఈదయ్యం పాత్రను ఆకర్షణీయంగా మలిచారు. ఈ దయ్యం కనిపించిన దృశ్యాలనంతా కొత్త పోకడతో రూపొందించారు. ఈ పాత్రను వినోదప్రధానం చేశారు. సునీల్‌వర్మ దర్శకత్వంలోని నైపుణ్యంతో పాటు అజయ్ విన్సెంట్ ట్రిక్ ఫోటోగ్రఫీ ఈ దయ్యం వింతచేష్టలకు జీవం పోసి, హాస్యాన్ని పెంచి, ప్రేక్షకులను ఆకట్టుకునేట్టు చేసింది.

ఇంత హాస్యాన్ని రంగరించుకొని వినోదప్రధానంగా రూపొందిన ఈ ''దయ్యం'' ఎవరైంది తెలుసుకోవడం అవ

చిత్ర సమీక్ష
గిద్దలూరు గోపాలరావు

సరం. ఇది ఒక మగదయ్యం. పూర్వజన్మలో ఇది శ్రీరాం (సుమన్) అనే ఒక మంచిమనిషి. గోపాల్ (చిన్న) అనే దుర్మార్గుడిచేత చంపబడతాడు. అతని ఆత్మ దయ్యంగా మారుతుంది. ఈ దయ్యం కుదురుగా ఒకచోట కూర్చోదు. తన ఆత్మబంధమైన తనభార్య శైలజను (లిజీ) తన బిడ్డను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తుంది. అదనుచూచి తనను చంపిన గోపాల్‌పై పగ సాధించేందుకు సన్నద్ధమవుతుంది. ఇందుకు భూతరాజు అనే భూత మాంత్రికుడి (సత్యనారాయణ) సహాయం పొందుతుంది. తనను చంపిన గోపాల్‌ను అతని అనుచరుడైన సమాధుల సత్యాన్ని (కోట శ్రీనివాసరావు) అంతంచేసి, తన భార్యాబిడ్డలను భూతరాజుకు అప్పగించి అదృశ్యమవుతుంది దయ్యం.

ఒక దయ్యం, హీరోగా సాగిన ఈ చిత్రకథ కొత్త పోకడలో వుంది. ఆ పాత్రను నడిపిన విధానంలోనే వైవిధ్యం వుంది. బాగా హాస్యం రంగరించుకుంది. ప్రేక్షకులను ఆకట్టుకుంది శ్రీరాం మనిషిగా వున్నప్పుడు, దయ్యంగా మారినప్పుడు ఈ రెంటినీ సుమన్ జనరంజకంగా పోషించారు. అంతా బాగానేవుంది కాని ఇందులో బాధకలిగించే ఒక విషయముంది. అదేమంటే ఈ కథ ''ఘోస్ట్'' (దయ్యం) అనే ఆంగ్ల చిత్రకథకు కాపీ. ఘోస్ట్'' ఆంగ్ల చిత్రం కనక

వర్షం కురిపించింది. ఈ ఆంగ్ల చిత్ర కథను కాపీకొట్టి ''ఆత్మబంధం'' చిత్రం కథ తాను వ్రాసినట్టు టైటిల్సులో పేరు వేసుకున్న సత్యానంద్ సాహసం ఏమని వర్ణించాలి. ఆంగ్లచిత్రంలోని రాలాపాత్ర లను యథాతథంగా ఈ చిత్రంలో తీసేశారు. సినిమా రంగంలో కథల చౌర్యం మామూలే నని సరిపెట్టుకోవల్సిందేనా!

భూతరాజుగా సత్యనారాయణ హాస్యంతో బాగా నవ్వించారు. సమాధుల సత్యంగా కోట శ్రీనివాసరావు గూడా మంచి హాస్యం సృష్టించారు. భూతరాజు, సమాధుల సత్యం పాత్రలు ప్రేక్షకులకు జ్ఞాపకం వుండేవి. గోపాల్ పాత్రలో చిన్నా చక్కనైన విలనీ చూపారు. లిజీ తన చిన్నదైన పాత్రలో చలాకీగా కనిపించింది.

సత్యానంద్ మాటలు, సీతారామశాస్త్రి పాటలు బాగున్నాయి. చక్రవర్తి పాటలకు మంచిబాణీలు అమర్చటమే గాక, దయ్యం కనిపించిన దృశ్యాల్లో బలమైన నేపథ్య సంగీతం కూర్చారు. ★

సినిమా
(9 వ పేజీ తరువాత)

ఉపేంద్ర హఠాత్తుగా దాసరి నారాయణరావుకి ఫోన్ చేసి, 'ఇంకా కొన్ని ఎపిసోడ్స్ మిగిలివున్నా పరవాలేదు ఆ సీరియల్‌ను అంతటితో ఆపేయండి'' అన్నారట. దాంతో దాసరి అర్థాంతరంగా ముగించక తప్పలేదు. ఆ తర్వాత ప్రభుత్వం మారినప్పుడు 'మీరు దరఖాస్తు పెట్టుకుంటే ఆ మిగతాభాగానికి అనుమతి ఇస్తాం'' అని ఉత్తరం వచ్చిందట. కాని అంతగా ప్ర తర్వాత మళ్ళీ మేక్ చేయడానికి దాసరికి మనసొప్పలేదట. ఇప్పుడు ఆయన వీడియో కేసెట్‌గా విడుదల చేస్తున్న 'విశ్వామిత్ర'లో ఆ మిగతా వది భాగాలు వుంటాయట.

మే 28 న "మధురానగరిలో ...."

''ఏప్రెల్‌లోనే విడుదల చేయాలను కున్నాం. మార్చిలో ఎడిటింగ్ ముగించాం. డబ్బింగ్ థియేటర్ హైదరాబాద్ లో దొరక్క 20 రోజులు వేచివున్నాం. హైదరాబాద్‌లో పూర్తిగా థియేటర్స్ ఏర్పడే వరకు మద్రాసులో డబ్బింగ్ చేసుకునేలా నిబంధనను సడలిస్తే, ఎంతో మేలుగా ఉంటుంది,'' అన్నారు కట్టుదిట్టమైన ప్లానింగ్‌తో వరుసగా సూపర్ హిట్ చిత్రాలు నిర్మించిన ఎస్. గోపాలరెడ్డి, కోడి రామకృష్ణ దర్శకత్వంలో తయారైన ఈయన తాజా చిత్రం నలుగురు కుర్రవాళ్ళు. ఒక అమ్మాయి మధ్య నడిచే కథ. ఒక వంశీధర చిత్రం కొత్తదనం కల్పిన ఓ అందమైన అమ్మాయి వల్ల నలుగురు యువకులు ఆకర్షితులవుతారు. ఐతే ఆమె ధ్యేయం వేరుగనుక ఆ పలుగురిలో ఎవ్వరినీ పెళ్ళాడదు. అనూహ్యమైన మలుపులు గల చిత్రం. అనూర్వమైన కథకోసం అవిరళమైన కృషిచేసే గోపాలరెడ్డి తదుపరి చిత్రం వాంశీకృష్ణతో జూన్ 10 న ప్రారంభమవుతుంది. ప్రతి నెలా పదహారోజుల షూటింగ్‌తో మూడు నెల్లో పూర్తవుతుంది. అన్నట్లు, గోపాలరెడ్డి మన ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి తమ్ముడు. ''నాకాడు హైస్కూలులో ఆయన మా లెక్కలు మాస్టారు. నేను సైన్సులో ఎంత వస్తో లెక్కల్లో అంత లాస్ట్. అప్షనల్ మేథమాటిక్స్‌లో మరీను. అయినా, ఆయనబోధన ఎంతో గొప్పది. ఎటువంటి వీక్ స్టూడెంట్‌నయినా స్ట్రాంగ్‌గా చేసేవాడు,'' అన్నాడు గోపాలరెడ్డి ఆ రోజులు గుర్తుకు తెచ్చుకుంటూ ★

•• ఉత్తరక్రియలు



అత్తిపల్లి బుజ్జమ్మగారు

కోవూరు

16-4-91 తేది మంగళవారం వేకువన

స్వర్గస్తురాలైనది.

వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ

ఉత్తరక్రియలు

2-5-91 తేది బేస్తవారం పెద్దకర్మ

కోవూరులో మా స్వగృహమున జరుగును.

కావున బంధుమిత్రులు తెలియగోరుతాము

కుమారుడు-కోడలు : ప్రభాకర్‌రెడ్డి - ప్రభావతమ్మ

కూతుళ్లు-అల్లుళ్లు : శ్యామలమ్మ-డా॥ పి. రఘురామరెడ్డి

ప్రమీలమ్మ-సి. సీతారామిరెడ్డి, Ag- M.Sc.

కమలమ్మ-డా॥ ఐ. రాజగోపాలరెడ్డి

•• సంస్మరణ



మా అభివృద్ధికి మూలకారకుడు

కాటంరెడ్డి రామచంద్రారెడ్డిగారు

(పడుగుపాడు)

పరమపదించి 3-5-91 తేదికి

సంవత్సరం పూర్తవుతుంది. వారి

ప్రధమ వర్ధంతి

సందర్భంలో శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కుమారులు: కాటంరెడ్డి సుందరరామిరెడ్డి, నగేష్‌రెడ్డి

సోదరులు: కాటంరెడ్డి వెంకట్రామరెడ్డి, చంద్రశేఖరరెడ్డి

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press-Nellore.